ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 14, సెప్టెంబర్ 2026 16 పేజీలు

## మైనార్టీ గురుకుల కళాశాల నిర్వహణపై ఎంపీడీవో ఆందోళన



2లో..

# నేడే గణేష్ చతుర్ధశి



పాఠకులకు, ప్రకటన కర్తలకు, ఏజెంట్లకు, వార్తా కుటుంబ సభ్యులకు
వినాయక చవితి శుభాకాంక్షలు

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటైన వినాయక చవితి పండుగ భాద్రపద శుద్ధ చవితి రోజున వస్తుంది. ఈ పండుగను భక్తిశ్రద్ధలతో భక్తులు జరుపుకోవటం ఆనవాయితీ. విఘ్నాలను తొలగించి, జ్ఞానం, బుద్ధి, ఐశ్వర్యాన్ని ప్రసాదించే దేవుడిగా విఘ్నేశ్వరుని భక్తులు ఎల్లవేళలా పూజిస్తారు. గణపతిని వేదాలు కొలిచాయి, ఉపనిషత్తులు కీర్తించాయి, పురాణాలు ప్రస్తుతించాయి, బ్రహ్మజ్ఞానాన్ని, విష్ణు తత్వాన్ని, శివశక్తిని తనలో ఇముడ్చుకున్న త్రిమూర్తి అంశంగా అందరూ భావిస్తారు. హృదయ నేత్రాలతో దర్శించుకోగలిగితే ఆ గుజ్జు రూపం వెనకాల ఉన్న విరాట స్వరూపం మనకు అర్థమవుతుంది. ఆ చిన్ని పొట్టలో బ్రహ్మండాలు దర్శనమిస్తాయి.

2 లో..



### ప్రభుత్వ వైద్యానికి కొత్త బలం..
## ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల విస్తరణ

కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక పర్యవేక్షణతో ఆధునిక వైద్య సేవలకు శ్రీకారం

మంత్రుల ప్రత్యేక శ్రద్ధతో సౌకర్యాల విస్తరణ.. ప్రజలకు మరింత చేరువైన నాణ్యమైన వైద్యం

త్వరలో ఎంఆర్ఐ సేవలు.. ఇప్పటికే అందుబాటులోకి మూడు పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు

రోగిని కదిలించాల్సిన అవసరం లేకుండా పడక వద్దే ఎక్స్ రే

కలర్ డాప్లర్, కాంట్రాస్ట్ సీటీ, హెచ్ఆర్ సీటీతో అధునాతన నిర్ధారణ సేవలు



2లో..

**ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 11(ప్రభాత వార్త )**
ప్రభుత్వ ఆసుపత్రి అంటే సాధారణ వైద్యం మాత్రమే అనే భావనను మార్చేలా ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో వైద్య సేవలు క్రమంగా విస్తరిస్తున్నాయి. ఆధునిక వైద్య పరీక్షలు, అధునాతన స్కానింగ్ సదుపాయాలు, రేడియాలజీ సేవలు, మాతా శిశు సంరక్షణ, అత్యవసర రోగులకు పడక వద్దే పరీక్షలు వంటి అనేక సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు నాణ్యమైన వైద్యం మరింత చేరువవుతోంది. ఖరీదైన పరీక్షల కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనే అనేక ఆధునిక సేవలు అందుతున్నాయి. జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

### భారమైన వ్యవసాయం..
## కనుమరుగవుతున్న రైతన్న

రసాయనాల దుష్ప్రభావం - పెరుగుతున్న పెట్టుబడులు - మారుతున్న పంటల సాగు. ఆహార భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు.

భారమైన వ్యవసాయం.. కనుమరుగవుతున్న రైతన్న

రసాయనాల మోత..రైతుకు భారం, ప్రజల ఆరోగ్యానికి ముప్పు

పెరుగుతున్న పెట్టుబడులు..తగ్గుతున్న లాభాలు.. సంక్షోభంలో రైతు

వ్యవసాయం లాభమా..? భారమా..? రైతన్న ఆవేదన

వరి నుంచి పామాయిల్ వైపు.. మారుతున్న వ్యవసాయం, మారుతున్న ఆహార భద్రత

రైతు బతికితేనే దేశానికి భరోసా.. వ్యవసాయ సంక్షోభంపై ప్రత్యేక కథనం



2 లో..

**పాల్వంచ, సెప్టెంబర్ 13, ప్రభాత వార్త:**
ప్రపంచాన్ని ఓర్పుతో భరిస్తున్న భూమాతకు మనిషే భారంగా మారుతున్నాడా? వ్యవసాయంలో అధిక దిగుబడుల కోసం విచక్షణారహితంగా రసాయనాలు, కలుపు మందులు, పురుగుమందులు వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గడమే కాకుండా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందనే ఆందోళనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మనం ప్రతిరోజూ తీసుకుంటున్న ఆహారం ఎంత సురక్షితమో అనే సందేహాలు సర్వత్రా..

# నేడే గణేష్ చతుర్దశి

మొదటి పేజీ తరువాయి..

**పండుగ విశిష్టత**

భక్తులు ఏ శుభకార్యా నైనా ప్రారంభించే ముందు విఘ్నేశ్వరుని పూజించడం సాంప్రదాయం. విద్యార్థులు జ్ఞానం, ఏకాగ్రత కోసం గణేశుని పూజిస్తారు, పెద్దలు కుటుంబంలో సుఖశాంతులు ఐశ్వర్యం కలగాలని పూజలు చేస్తారు.

**పూజా విధానం.**

వినాయకుడికి పత్రి, పూలు, కొబ్బరికాయ, అరటి పండ్లు, ఉండ్రాళ్ళు, కుడుములు, మోధకం వంటి నైవేద్యాలు సమర్పిస్తారు ముఖ్యంగా 21 రకాల పత్రాలతో పూజించడం భక్తుల కి ఆచారంగా వస్తుంది.

**మట్టి వినాయకుడి ప్రాధాన్యత.**

మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించడం పర్యావరణ హితమైన సాంప్రదాయం. నిమజ్జనం అనంతరం మట్టి నీటిలో కలిసిపోవడం వల్ల ప్రకృతికి హాని తక్కువగా ఉంటుంది అందుకే మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించడం ఎంతో మంచిదిగా భావిస్తారు. డీజే పెట్టి శబ్ద కాలుష్యాన్ని సృష్టించడం కన్నా భజనలు చేసి పదిమందికి ఆదర్శంగా నిలవాలని కోరుకుందాం. వినాయక చవితి పండుగ కేవలం ఇంటి పూజకే పరిమితం కాకుండా, ప్రజల అందరిని ఒక చోట చేర్చే పండుగ లా కూడా మారింది. పండుగల సందర్భంగా కాలనీలు, గ్రామాలు, పట్టణాలలో సామూహికంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. గణేష్ నవరాత్రులు అత్యంత నిష్టగా భక్తిశ్రద్ధలతో జరుపుకోనే సాంప్రదాయం. వినాయకుని ఆశీస్సు లతో అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, జ్ఞానం, శాంతి, విజయాలు, ఐశ్వర్యాలు అందరికీ కలగాలని కోరుకుందాం.

# ప్రభుత్వ వైద్యానికి కొత్త బలం.. ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల విస్తరణ

మొదటి పేజీ తరువాయి..

ఆసుపత్రిలోని అవసరాలను గుర్తించడం, వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకు రావడం, వాటికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, వైద్య నిపుణుల కొరతను అధిగమించడం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల విస్తరణకు రాష్ట్ర మంత్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటంతో ఖమ్మం సర్వజనాసుపత్రిలో సేవల బలోపేతానికి మరింత ఊతం లభిస్తోంది.

**మూడు పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు అందుబాటులోకి:**

ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రికి కొత్తగా 3 పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో అవసరమైన రోగులకు వేగంగా అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితిని బట్టి పరీక్షలు నిర్వహించేందుకు ఈ పోర్టబుల్ యంత్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రోగిని ఒక విభాగం నుంచి మరో విభాగానికి తరలించాల్సిన అవసరాన్ని తగ్గిస్తూ, వైద్యుల సూచన మేరకు అవసరమైన ప్రదేశంలోనే పరీక్ష నిర్వహించే వెసులుబాటు ఏర్పడుతోంది.

**త్వరలో ఎంఆర్ఐ.. కలెక్టర్ చొరవతో సివిల్ పనులు వేగవంతం:**

ఖమ్మం సర్వజనాసుపత్రిలో త్వరలో ఎంఆర్ఐ యంత్రం అందుబాటులోకి రానుంది. ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక చొరవతో వేగంగా పూర్తి చేస్తున్నారు. ఎంఆర్ఐ యంత్రానికి అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యంత్రం ఏర్పాటు చేసిన తర్వాత అది నిరంతరాయంగా ప్రజలకు సేవలందించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేస్తున్నారు. మెదడు, వెన్నెముక, కీళ్లు, కండరాలు, అంతర్గత అవయవాలు, తదితర ప్రాంతాలకు సంబంధించిన అనేక సమస్యలను గుర్తించడంలో ఎంఆర్ఐ పరీక్ష ఉపయోగపడుతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవ అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు అధిక వ్యయంతో కూడిన ప్రైవేటు పరీక్షల భారం తగ్గనుంది.

**పడక వద్దే ఎక్స్‌రే.. తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారికి ఉపశమనం:**

సర్వజనాసుపత్రిలో పోర్టబుల్ ఎక్స్‌రే, స్థిర ఎక్స్‌రే సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఓపీ, ఐపీ రోగులకు అవసరాన్ని బట్టి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రం అందుబాటులో ఉండటం వల్ల కదలలేని రోగులను పడక నుంచి ఎక్స్‌రే విభాగానికి తీసుకెళ్లాల్సిన అవసరం తగ్గింది. రోగిని పడకపైనే ఉంచి అవసరమైన సమయంలో అక్కడికక్కడే ఎక్స్‌రే తీసే సదుపాయం ఏర్పడింది. తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, అత్యవసర చికిత్స పొందుతున్నవారు, కదలడానికి ఇబ్బంది ఉన్న రోగులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా మారింది. రోగిని తరలించే సమయంలో కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంతో పాటు వైద్యులకు త్వరగా పరీక్షా ఫలితాలు అందే అవకాశం ఏర్పడింది. అదనంగా ఓపీ, ఐపీ సేవలకు ఎక్స్‌రే యంత్రాలను వినియోగిస్తున్నారు. టీహబ్‌లో అదనపు ఎక్స్‌రే యంత్రంతో పాటు మామోగ్రఫీ, స్కానింగ్ సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు.

**జనవరి–ఆగస్టులో 13,816 అల్ట్రాసౌండ్ స్కాన్లు:**

ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో అల్ట్రాసౌండ్ సేవలను పెద్ద సంఖ్యలో రోగులు వినియోగించుకుంటున్నారు. 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 13,816 అల్ట్రాసౌండ్ స్కాన్లు నిర్వహించారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్, అత్యవసర తదితర విభాగాలకు వచ్చే రోగులకు అవసరాన్ని బట్టి అల్ట్రా సౌండ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జూలైలో 1,977, ఆగస్టులో 1,943 స్కాన్లు నిర్వహించడం ద్వారా సేవలను పెద్ద సంఖ్యలో రోగులు వినియోగించుకుంటున్న విషయం స్పష్టమవుతోంది.

**మాతా శిశు సంరక్షణలో 16,961 స్కాన్లు:**

గర్భిణీలు, శిశువుల ఆరోగ్య సంరక్షణకు ఖమ్మం మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 16,961 స్కాన్లు నిర్వహించారు. వీటిలో 8,945 ఓబీజీ స్కాన్లు , 5,417 ఉదర భాగం స్కాన్లు , 546 టిఫ్ఫా స్కాన్లు, 2,053 చిన్నారుల స్కాన్లు ఉన్నాయి. నెలవారీగా పరిశీలిస్తే ఓబీజీ స్కాన్లు జనవరిలో 910 నుంచి ఆగస్టులో 1,329కు పెరిగాయి. ఉదర భాగం స్కాన్లు జనవరిలో 455 ఉండగా జూలైలో 999కు చేరాయి.

**గర్భంలోని శిశువు ఆరోగ్యం ముందుగానే తెలుసుకునే అవకాశం:**

మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గర్భిణీల కోసం ప్రత్యేకంగా టిఫ్ఫా స్కాన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. గర్భధారణలో సాధారణంగా ఐదు నుంచి ఆరో నెల మధ్య నిర్వహించే ఈ పరీక్ష ద్వారా గర్భంలోని శిశువు అవయవాల నిర్మాణం, అభివృద్ధి, ఆరోగ్య పరిస్థితిని ముందుగానే పరిశీలించే అవకాశం ఉంటుంది. పిండంలో అవయవ లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే ముందుగానే వైద్య ప్రణాళిక రూపొందించుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రైవేటు వైద్య కేంద్రాల్లో సాధారణంగా సుమారు రూ. 6 వేల నుంచి రూ.8 వేల వరకు ఖర్చయ్యే ఈ తరహా సేవను ప్రభుత్వ వైద్య వ్యవస్థలో ఉచితంగా అందించడం గర్భిణీలకు ఎంతో ప్రయోజనకరం. టిఫ్ఫా స్కాన్ల సంఖ్యలోనూ గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఫిబ్రవరిలో 19 గా ఉన్న స్కాన్లు , ఆగస్టులో 136కు చేరాయి. జనవరి నుంచి ఆగస్టు వరకు మొత్తం 546 టిఫ్ఫా స్కాన్లు నిర్వహించారు.

**కలర్ డాప్లర్‌తో రక్తనాళాల సమస్యలకు ముందస్తు గుర్తింపు:**

సర్వజనాసుపత్రిలో కలర్ డాప్లర్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. రక్త నాళాల్లో రక్తప్రసరణను పరిశీలించడం, రక్త నాళాల్లో ఏర్పడే అడ్డంకులను గుర్తించడం వంటి వాటికి ఈ పరీక్ష ఉపయోగపడు తుంది. రక్తనాళాల్లో కొవ్వు నిల్వలు లేదా ఇతర కారణాలతో ఏర్పడే అడ్డంకులను గుర్తించేందుకు కలర్ డాప్లర్ సహాయపడు తుంది. డీప్ వీన్ థ్రాంబోసిస్, సిరలకు సంబంధించిన సమస్యలు, ధమనుల్లో రక్తం గడ్డకట్టడం వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. సకాలంలో వ్యాధిని గుర్తించి అవసరమైన వైద్య చికిత్స లేదా శస్త్రచికిత్స అందించడం ద్వారా చేతులు, కాళ్లకు కలిగే నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుంది. ప్రైవేటు వైద్య కేంద్రాల్లో ఒక్కో పరీక్షకు సుమారు రూ. 2 వేల నుంచి రూ. 3 వేల వరకు ఖర్చయ్యే సేవను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురావడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతోంది.

**కాంట్రాస్ట్ సీటీ.. హెచ్ఆర్ సీటీ సేవలు:**

సర్వజనాసుపత్రిలో కాంట్రాస్ట్ సీటీ స్కాన్ సేవలు నిరంతరాయంగా అందిస్తున్నారు. పగలు, రాత్రి మూడు షిఫ్టుల్లో సేవలు కొనసాగిస్తూ అవసరమైన రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కణతులు, వివిధ అవయవాల స్థితిగతులు, ప్రమాదాల్లో గాయాల తీవ్రత వంటి అంశాలను తెలుసుకోవడంలో సీటీ స్కాన్ కీలకంగా ఉంటుంది. హెచ్ఆర్ సీటీ స్కాన్ ద్వారా ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులను స్పష్టంగా గుర్తించే అవకాశం ఉంటుంది. మెదడు సంబంధిత వ్యాధులు, పక్షవాతం, మెదడు కణుతులు, ప్రమాదాల్లో గాయాలు తదితర సమస్యలను గుర్తించడంలో కూడా సీటీ స్కాన్ సేవలు ఉపయోగపడు తున్నాయి. ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రి లోనే అందుబాటులో ఉండటం వల్ల రోగులు బయటకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతోంది.

**రేడియాలజీ సేవలకు నిపుణుల బలం:**

గతంలో రేడియాలజిస్టుల కొరత కారణంగా రేడియాలజీ సేవల నిర్వహణలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. సమస్య తీవ్రతను గుర్తించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక చొరవ తీసుకుని రేడియాలజీ సేవలను బలోపేతం చేసే చర్యలు చేపట్టారు. ఇటీవల డాక్టర్ సురేందర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధుల్లో చేరారు. దీంతో రేడియాలజీ విభాగానికి మరింత నిపుణుల బలం చేకూరింది. అదే విధంగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా, పరిధిలోని వైద్య నిపుణుడు డాక్టర్ మురళీకృష్ణను సర్వజనాసుపత్రికి కేటాయించేలా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఫలితంగా రేడియాలజీ సేవలు మరింత పటిష్టమై ప్రజలకు నాణ్యమైన నిర్ధారణ సేవలు అందించే అవకాశం ఏర్పడింది.

**వైద్య సిబ్బంది ఖాళీల భర్తీకి చర్యలు:**

ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన మానవ వనరులపై కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసేలా చర్యలు చేపట్టారు. వైద్య పరికరాలు అందుబాటులో ఉండటంతో పాటు వాటిని సమర్థవంతంగా వినియోగించేందుకు అవసరమైన వైద్య నిపుణుల సేవలు కూడా అందుబాటులోకి రావడం ద్వారా ఆసుపత్రి వైద్యసామర్థ్యం మరింత పెరుగుతోంది.

**పరికరం రావడమే కాదు.. నిరంతర సేవలు అందించడమే లక్ష్యం:**

కొత్త వైద్య పరికరాలు అందుబాటులోకి రావడం ఒక దశ మాత్రమే. వాటిని ప్రజలకు నిరంతరం ఉపయోగపడేలా చేయడం మరింత ముఖ్యమైన అంశం. ఈ దిశగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. యంత్రాల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులు, విద్యుత్ సదుపాయాలు, వైద్య నిపుణుల అందుబాటు, సిబ్బంది ఖాళీల భర్తీ వంటి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. దీంతో ఆసుపత్రిలో వైద్య పరికరాలు అందుబాటు లో ఉండటమే కాకుండా వాటి ద్వారా ప్రజలకు నిరంతర సేవలు అందే పరిస్థితి ఏర్పడుతున్నది.

# మైనార్టీ గురుకుల కళాశాల నిర్వహణపై ఎంపీడీవో ఆందోళన

## విద్యార్థినులకు మౌలిక వసతులు కల్పించాలి

**సారపాక, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల నిర్వహణ, మౌలిక వసతుల పరిస్థితిపై ఎంపీడీవో జమలారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఈవో జి.రవికుమార్‌లతో కలిసి కళాశాలను పరిశీలించిన ఎంపీడీవో తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కళాశాలలో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల పరిస్థితి సరిగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని జమలారెడ్డి అన్నారు. దోమలు, ఎలుకల సమస్యతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలపై ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. త్వరలో జిల్లా కలెక్టర్‌తో కళాశాల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించి విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల అద్దె భవనంలో నడుస్తుందని పూర్తిస్థాయి మౌలిక వసతులు పరిసరాల పరిశుభ్రంగా లేవని గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు.

# భారమైన వ్యవసాయం.. కనుమరుగవుతున్న రైతన్న

మొదటి పేజీ తరువాయి..

వ్యక్తమవుతున్నాయి.ఒకప్పుడు సహజసిద్ధంగా సాగిన వ్యవసాయం నేడు అధిక రసాయనాలపై ఆధారపడటం వల్ల భూమి,పర్యావరణం,మనిషి ఆరోగ్యం అన్నీ ప్రమాదంలో పడుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యవసాయంలో కలుపు మొక్కలను నివారించేందుకు రైతులు పెద్ద ఎత్తున కలుపు మందులను వినియోగిస్తున్నారు.కొన్ని రకాల కలుపు మందుల వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించినప్పటికీ,క్షేత్రస్థాయిలో వాటి వినియోగం పూర్తిగా తగ్గలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిషేధిత మందులు ఎలా రైతుల చేతికి చేరుతున్నాయి? రైతులకు తగిన అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ విఫలమవుతోందా? లేక దిగుబడి కోసం రైతులే వాటిని ఆశ్రయిస్తున్నారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**కలుషిత ఆహారం – ప్రజల ఆరోగ్యానికి ముప్పు**

రసాయన అవశేషాలు ఉన్న ఆహారాన్ని నిరంతరం తీసుకోవడం వల్ల క్యాన్సర్,కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు,హార్మోన్ల అసమతుల్యత వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అయినప్పటికీ రసాయనాల వినియోగం తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోంది.రైతులకు సేంద్రియ వ్యవసాయం,సమగ్ర పంటల యాజమాన్యంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**భారంగా మారిన ఆధునిక వ్యవసాయం**

ఒకప్పుడు లాభదాయకంగా ఉన్న వ్యవసాయం నేడు రైతుకు భారంగా మారుతోంది.విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు,కలుపు మందులు, డీజిల్,విద్యుత్,కూలీల ఖర్చులు విపరీతంగా పెరగడంతో రైతు పెట్టుబడులు అమాంతం పెరిగాయి.అయితే ఆ స్థాయిలో దిగుబడులు,గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొందరు రైతులు అప్పుల భారంతో ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా రాష్ట్రంలో చోటుచేసుకున్నాయి.!!ప్రభుత్వం నుంచి సకాలంలో సబ్సిడీలు,వ్యవసాయ ఇన్‌పుట్లు,పంటల కొనుగోలు,గిట్టుబాటు ధరల హామీ లభించకపోవడం కూడా రైతుల సమస్యలను మరింత తీవ్రతరం చేస్తోందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి.

**మారుతున్న పంటల సాగు**

వరి, పత్తి వంటి సంప్రదాయ పంటల సాగు క్రమంగా తగ్గుతుండగా,రైతులు అధిక ఆదాయం వచ్చే పామాయిల్ వంటి వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపుతున్నారు.ప్రస్తుతం పామాయిల్‌కు మంచి ధరలు లభించడం,ఏడాదిలో రెండు కోతలు రావడం రైతులను ఆకర్షిస్తోంది.దీంతో రాష్ట్రంలో పామాయిల్ సాగు విస్తీర్ణం వేగంగా పెరుగుతోంది.!!అయితే రైతుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన మొక్కలను సరఫరా చేయడంలో సంబంధిత సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.మరోవైపు ఆహార ధాన్యాల సాగు తగ్గిపోతే భవిష్యత్తులో ఆహార భద్రతపై ప్రభావం పడే అవకాశముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**రైతన్నను ఆదుకోవాల్సిన అవసరం**

వ్యవసాయం లాభదాయకంగా మారాలంటే రైతులకు సకాలంలో సబ్సిడీలు, నాణ్యమైన విత్తనాలు, గిట్టుబాటు ధరలు,మార్కెటింగ్ సౌకర్యాలు,పంటల బీమా,సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం వంటి చర్యలు అత్యవసరం.అదే సమయంలో రసాయనాల వినియోగాన్ని నియంత్రిస్తూ ప్రజలకు సురక్షితమైన ఆహారం అందించే దిశగా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, రైతులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది.భూమిని కాపాడితేనే భవిష్యత్ తరాలకు సురక్షితమైన ఆహారం అందుతుంది.రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.కలుషిత ఆహారం,పెరుగుతున్న వ్యవసాయ వ్యయాలు,మారుతున్న పంటల సాగు వంటి అంశాలపై ఇప్పటికైనా సమాజం,ప్రభుత్వం,రైతులు కలిసి ఆలోచించి స్థిరమైన వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైంది.

## కోర్టు కానిస్టేబుల్ మురళీకి సన్మానం




**తల్లాడ సెప్టెంబర్ 13: ప్రభాతవార్త**

రాజీమార్గమే రాజమార్గం అంటూ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు వైరా సబ్ డివిజన్లో రాజీచేసినందుకు కోర్టు కానిస్టేబుల్ మురళిని తల్లాడ ఎస్సై లు వెంకటకృష్ణ వెంకటేష్ లు సన్మానించారు ఆదివారం స్టేషన్లో సిబ్బంది సమక్షంలో మురళిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు ఏది ఏమైనా పోలీసులు కేసులు నమోదు చేస్తారు అవసరాన్ని బట్టి రాజీ చేయడంలో కూడా గొప్పగా అనిపించుకోవడం కోసం సన్మానాలు కూడా చేసుకోవడం విచిత్రంగానే ఉంది ఏది ఏమైనా వైరా సబ్ డివిజన్ పరిధిలో ఎక్కువ కేసులు రాజి చేయడంలో చూపిన కృషి అభినందనీయమని చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆర్కే లక్ష్మణ్ ఆంగోత్ శీను పాల్గొన్నారు

## నరసింహారావు పేటలో ప్రశాంత్ విగ్రహావిష్కరణ



**తల్లాడ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

కొడుకు పై ఉన్న మమకారంతో కండ్ల ముందు కొడుకును చూసుకోవడం కోసం ఏర్పాటుచేసిన విగ్రహాన్ని డిసిసి కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూర్ లక్ష్మీరెడ్డి ప్రారంభించారు ఆదివారం మండల పరిధిలోని నరసింహారావు పేట గ్రామంలో పిన్ని శ్రీనివాసరావు రవి కుమారి దంపతుల కుమారుడు పిన్ని ప్రసాద్ మరణించి ఏడాది కావస్తుండగా కొడుకుని విగ్రహ రూపంలో చూసుకునే విధంగా ఏడాది తిరగక ముందే విగ్రహం ఏర్పాటు చేయగా కుటుంబ సభ్యులు నాయకుల ను ఆహ్వానించి విగ్రహం ఏర్పాటు చేయించడంతో తల్లిదండ్రులకు ఆ కుమారుడిపై ఎంత అభిమానం ఉందో అర్థమవుతుంది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సర్పంచులు తాళ్ల సుధారాణి దీవె లావెంకటేశ్వరరావు తుమ్మలపల్లి రమేష్ రాయల రాము తాళ్ల జోసెఫ్ మారెళ్ళ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ చెరువులో నైజీరియా పక్షులు అలజడి



**తల్లాడ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

ఆఫ్రికా ఖండంలోని సహారా ఎడారిలో ఉండే నైజీరియన్ పక్షులు తల్లాడ చెరువులో సందడి చేశాయి ఆదివారం చెరువు వైపు వెళ్లిన యువకులకు ఆఫ్రికా ఖండంలోని సహారా ఎడారి కి దక్షిణాన ఉన్న గడ్డి భూములు చిత్తడి నేలల్లో కనిపించే నైజీరియన్ కొంగలు తల్లాడ చెరువులు ప్రత్యక్షం కావడంతో యువకులు సెల్లో బంధించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి.



**.ఏన్కూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి చేశా రు.ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేశారు.పో లీసుల తనిఖీల్లో నిందితుల వద్ద నుంచి రూ.7,290 నగదు..ఆరు ద్విచక్ర వాహనాలు..ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా పేకాట..జూదం నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారబోయిన సంధ్య మాట్లాడుతూ..అక్రమ పేకాట..జూద కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని..చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోలు బంకులో 20 లక్షల రూపాయలు ఆయిల్ మాయం చేసిన సిబ్బంది

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 13)**

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఒక పెట్రోల్ బంకులో 20 లక్షల 39వేల 822 రూపాయల పెట్రోల్ డీజిల్ లను సిబ్బంది మాయం చేసినట్లు బంకు యజమాని విలేకరులకు ఆదివారం తెలిపారు గత ఆరు నెలలుగా పెట్రోల్ బంకులో పనిచేస్తున్న సిబ్బంది ఆయిల్ టెస్టింగ్ పేరుతో తీసిన పెట్రోల్ డీజిల్ ను అక్రమంగా విక్రయించుకున్నారని యజమాని తెలిపాడు దీనిపై అనుమానం వచ్చి గత నాలుగు రోజులుగా కంపెనీ ప్రతినిధులతో ఆడిట్ నిర్వహించగా 10,500 లీటర్ల పెట్రోల్ 7,600 లీటర్ల డీజిల్ ను టెస్టింగ్ పేరుతో సిబ్బంది అక్రమంగా విక్రయించారని దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు బంకు యజమాని విలేకరులకు తెలిపారు

## పేకాట కోడిపందేలపై కఠిన చర్యలు

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 13)**

దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు సంబంధిత స్థావరంపై ఆకస్మిక దాడి నిర్వహించారు పోలీసుల రాకను గమనించిన పేకాట నిర్వాహకులు ఆటగాళ్లు అక్కడి నుంచి పరారయ్యారు పరారైన వ్యక్తులను గుర్తించి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట కోడిపందేలు నిర్వహించినా వాటిలో పాల్గొన్నా పందేలు కాసినా స్థలం లేదా ఇతర సౌకర్యాలు కల్పించినా ఉపేక్షించేది లేదని దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య హెచ్చరించారు గ్రామ శివార్లు అటవీ ప్రాంతాలు వ్యవసాయ భూములు ఇళ్లు మరియు ఇతర రహస్య ప్రదేశాల్లో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ప్రత్యేక నిఘా ద్వారా గుర్తించి కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు కోడిపందేల కోసం కోళ్లకు కత్తులు కట్టడం కోళ్లను హింసించడం పందేల నిర్వహణకు సహకరించడం వంటి చర్యలపై కూడా సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనాలు మరియు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు పేకాట కోడిపందేల కారణంగా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతోపాటు గొడవలు అప్పులు ఇతర నేరాలకు దారితీసే ప్రమాదం ఉందని ప్రజలు గుర్తించాలని యువత ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు పేకాట స్థావరాలు కోడిపందేల నిర్వహణకు సంబంధించిన సమాచారం తెలిసినవారు వెంటనే దుమ్ముగూడెం పోలీసులకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు

## నేరాలు-దారుణాలు



## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**.వైరా సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)**

:రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి ఆదివారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.. వైరా ఎస్సై పుష్పాల రామారావు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 9వ తారీఖున రోడ్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద రోడ్డు దాటుతుండగా వైరాకు చెందిన పువ్వాళ వెంకటయ్య అలియాస్ గుడ్డి వెంకటయ్య52) ను గ్రీన్ ఫీల్డ్ హైవే నుండి వైరా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు క్షతగాత్రుని ఖమ్మం హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందాడు వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## వెంకన్న మృతికి మాజీ ఎమ్మెల్యే చంద్రావతి సంతాపం



**వైరా సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

వైరా మున్సిపాలిటీ రెండో వార్డు హనుమాన్ బజార్‌కు చెందిన గోగుల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే భానోత్ చంద్రావతి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు ఆదివారం వార్డు కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీను తో కలిసి గోగుల వెంకన్న నివాసానికి వెళ్లి వెంకన్న పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో , దేవ్వాళ్ల శ్రీను, పల్లపు రాంబాబు, బత్తుల ఉపేందర్, బండారు హనుమంతరావు, వేముల శివకుమార్, వేముల వెంకటేశ్వర్లు, ఒర్సు నారాయణ, బత్తుల కొండలు, ఒర్సు బాలకృష్ణ, బత్తుల వెంకటేష్ తదితరులు ఉన్నారు

## గణేష్ నవరాత్రి ఉత్సవాలుఏర్పాట్లు పూర్తి

**కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



కామేపల్లి ఎంపీ సెంటర్ లో సోమవారం నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాలను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ మహంకాళి రామనరసింహం గుప్తా ఆదివారం తెలిపారు.ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రత్యేక మండపంలో గణేశుడు కొలువుతీరిన తర్వాత ప్రతిరోజు పూజ, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి భావంతో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.

## అన్నారుగూడెం జన్నారం రోడ్డుపై నాట్లేయ వచ్చు

**తల్లాడ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

అన్నారు గూడెం నుండి ఏన్కూరు మండలం జన్నారం వెళ్లే రహదారి అద్వానంగా ఉండడంతో ఆ రోడ్డుపై వెళ్లే రైతులు రోడ్డుపై నాట్లేయ వచ్చని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రైతులు రోడ్డుపై నడవలేని పరిస్థితి నెలకొనగా నిత్యం ఎరువులు తీసుకెళ్లాలంటే నడవలేని పరిస్థితి ఉండగా ఎరువుల పరిస్థితి దయనీయంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో రహదారులు పుష్కలంగా ఉన్న ఈ ఒక్క



రహదారి అధ్వానంగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇటీవల గ్రామానికి చెందిన డిసిసి కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు ఆ రహదారి యొక్క విశిష్టతను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి కూడా తీసుకెళ్లారు ఇప్పటికైనా రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త ల మనోభావాలను గౌరవించాలి

**పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి**

భద్రాచలం, సెప్టెంబర్ 13(ప్రభాతవార్త):

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతూ, గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి నాంది పలుకుతున్నాయని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పరిమి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల సర్దార్ జలగం వెంగళరావు కాంగ్రెస్ పార్టీ భవన్లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో సైతం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి, పార్టీ మనుగడ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదని అన్నారు. సీనియర్ నాయకులు అడబాల వెంకటేశ్వర్లు ,తమ్మల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడిన సీనియర్



నాయకులు, కార్యకర్తల కృషి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. వారి త్యాగాలు, సేవలు, కష్టాన్ని గుర్తించి పార్టీ వారికి తగిన గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల విషయంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి మనోభావాలు దెబ్బతినడం పార్టీ భవిష్యత్తుకు మంచిది కాదని పరిమి శ్రీనివాసరావు అన్నారు. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. వారి కష్టంతోనే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన కార్యకర్తలు, నాయకులు నేడు తలదించుకునే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని, పార్టీ అధిష్టానం వెంటనే ఈ అంశంపై దృష్టి సారించి సీనియర్ నాయకుల మనోభావాలను గౌరవించాలని కోరారు. దురదృష్టవశాత్తు కొంతమంది నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ భవిష్యత్తుకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇటువంటి పరిణామాలు పార్టీని నమ్ముకుని పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు తీవ్ర మనోవేదన కలిగిస్తున్నాయని సమావేశానికి హాజరైన పలువురు నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న ప్రతి సీనియర్ నాయకుడు, కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు లభించేలా అధిష్టానం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మనపల్లి ఆదినారాయణ, వాసిరెడ్డి సాంబశివరావు, తరుణ్ మిత్ర, కొలపూడి వరుణ్, కాపుల శ్రీను, వార్డ్ మెంబెర్స్ సుబ్బారావు, సున్నం భూలక్ష్మి, సున్నం ఈశ్వరి, జగ్గా కుమారి, మహిళా నాయకురాలు పండాలా సరిత, కాంగ్రెస్ నాయకులు శీలం రామ్మోహన్ రెడ్డి,బసవరాజు, గానుగ రమణ, ఎ్జ శ్రీనివాస్, సింగ్, మాధవరావు, గర్నేపల్లి అశోక్, కార్యకర్తలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ లో ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యత

**జపాన్ విద్య విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

**జపాన్ పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మళ్ళా మోహన్ కుమార్**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 13)

జపాన్ దేశంలో ప్రాథమిక విద్యకు ఆదేశం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఆ దేశంలోని అమలవుతున్న ప్రాథమిక విద్యను మన రాష్ట్రంలో ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తే ప్రాథమిక దశలోనే విద్యార్థులకు ఎంతో పునాది ఉంటుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత




మండలం సింగవరం గ్రామపంచాయతీ పెదపాడు ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ తన అభిప్రాయాన్ని ప్రభాత వార్తకు తెలిపారు విదేశాల్లో అమలవుతున్న విద్యా విధానం పై రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ ను చేపట్టింది ఇందులో భాగంగా రాష్ట్రంలోని వివిధ కేడర్లో ఉన్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి నాలుగు బృందాలుగా విభజించి ఫిన్లాండ్ జపాన్ సింగపూర్ వియత్నాం దేశాలలో పర్యటించేందుకు చర్యలు చేపట్టింది అందులో మొదటి బృందం ఫిన్లాండ్ దేశం వెళ్లి అక్కడ విద్యా విధానాన్ని పరిశీలించింది రెండవ బృందం 40 మంది సభ్యులను జపాన్ పర్యటనకు పంపించారు రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ నేతృత్వంలో 40 మంది ఉపాధ్యాయుల బృందం జపాన్ పర్యటనకు వెళ్ళింది అందులో దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీ లోనున్న పెదపాడు ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మళ్ళా



మోహన్ కుమార్ ఒకరు జిల్లాలోనే ఏకైక ఎస్జిటి ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ జపాన్ పర్యటనకు ఎంపికై ఆ బృంద సభ్యులతో కలిసి జపాన్ వెళ్లారు ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉపాధ్యాయ బృందం జపాన్ పర్యటించి అక్కడ అమలవుతున్న పాఠశాల విద్యా విధానంపై అధ్యయనం చేసింది తిరిగి ఆదివారం ఆబృందం హైదరాబాద్ తిరిగి వచ్చారు జపాన్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఐదురోజుల పాటు జపాన్లో పర్యటించిన ఉపాధ్యాయ బృందం పలు అంశాలను గుర్తించింది ఉపాధ్యాయుడు మోహన్ కుమార్ తెలుపుతూ జపాన్లో మాతృభాషలోనే విద్యార్థులకు ప్రాథమిక విద్యను బోధిస్తున్నారని ప్రాథమిక విద్యకు ఆ దేశం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు పిల్లలు స్వేచ్ఛగా విద్యను అభ్యసించేందుకు వీలుగా టి ఎల్ ఎం ఆధునిక సౌకర్యాలను విరివిగా ఉపయోగిస్తున్నారని తెలిపారు జపాన్ పర్యటనలో తాము అధ్యయనం చేసిన అంశాలను నివేదిక రూపంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులకు



అందించనున్నట్లు ఆయన తెలిపారు జపాన్లో కిండర్ గార్డెన్ నుండి ఎడ్యుకేషన్ రీచర్చ్ సెంటర్లు ఇండియన్ యంబసీని బృందం సందర్శించింది ఇండియన్ ఎంబసీలోని అధికారులను మోహన్ కుమార్ తీసుకువెళ్లిన భద్రాచ్నల శ్రీ సీతారామచంద్రస్వామి వారి పట్టు వస్త్రాలతో సన్మానించారు అలాగే జపాన్ లోని విద్య శాఖ అధికారులను కూడా స్వామివారి పట్టు వస్త్రాలతో సన్మానించారుతెలంగాణ సంస్కృతిని ప్రదర్శన రూపంలో.. జపాన్ లోని పర్యటించిన రాష్ట్ర ఉపాధ్యాయ బృందం సభ్యులు తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని ప్రదర్శన రూపంలో ఇచ్చారు సంస్కృతి మార్పిడిలో భాగంగా జపాన్ సంస్కృతిని బోధన రూపంలో అక్కడే ఉపాధ్యాయులు చూపించగా తెలంగాణ సంస్కృతిని మన ఉపాధ్యాయులు అక్కడ తెలిపారు అందులో మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మను ఆడగా మల్ల మోహన్ కుమార్ మాత్రం పాఠ్యాంశాలను



మిమిక్రీ మోనో యాక్షన్ తో బోధించి అందరిని ఆకర్షించాడు పలువురి ప్రశంసలను అందుకున్నాడు చివరి రోజు ఉపాధ్యాయ బృందం సభ్యులు జపాన్ పర్యటించిన సర్టిఫికెట్లను అందుకున్నారు స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫ్ డైరెక్టర్ ఈ నవీన్ నికోలస్ ను భద్రాచలం స్వామివారి పట్టు వస్త్రాలతో సన్మానించారుఉపాధ్యాయ బృందం సభ్యులను అభినందించిన నికోలస్ జపాన్ పర్యటనకు వెళ్లి అక్కడ విద్య విధానాన్ని అధ్యయనం చేసి తిరిగి వచ్చిన బృందాన్ని స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫ్ డైరెక్టర్ ఈ నవీన్ నికోలస్ అభినందించారు బృంద సభ్యులు చూపించిన సమయపాలన క్రమశిక్షణ సహకారం ఉత్సాహం ఎంతో అద్భుతమని ఆయన ప్రశంసించారు ఉపాధ్యాయ బృంద ప్రవర్తన ఉపాధ్యాయ వృత్తి యొక్క నైపుణ్యాన్ని నిబద్ధతను ప్రతిబింబించిందని కొనియాడారు జపాన్ పర్యటనలో గమనించిన అంశాలు ముందుకు తీసుకువెళ్లి రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల ప్రయోజనాల కోసం ఆలోచనాత్మకంగా అమలు చేద్దాం అంటూ బృందం సభ్యులను అభినందించారు




## రాత్రి గస్తీ ముమ్మరం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 13)



దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణ ప్రజల భద్రత కోసం రాత్రివేళ పోలీసు గస్తీని ముమ్మరం చేసినట్లు దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య తెలిపారు ప్రధాన రహదారులు గ్రామాలు గ్రామ శివార్లు వ్యాపార ప్రాంతాలు నిర్మానుష్య ప్రదేశాలు గతంలో నేరాలు జరిగిన ప్రాంతాల్లో పోలీసు బృందాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయనీ అనుమానాస్పద వ్యక్తులు వాహనాలను తనిఖీ చేయడంతోపాటు రాత్రివేళ అనవసరంగా సంచరించే వ్యక్తుల వివరాలను నమోదు చేస్తున్నామని ఆయన తెలిపారు దొంగతనాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పెట్రోలింగ్ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు బ్యాంకులు ఏటీఎంలు దుకాణాలు పెట్రోల్ బంకులు ఇతర ముఖ్యమైన ప్రదేశాలను గస్తీ సిబ్బంది తరచూ తనిఖీ చేస్తున్నారు గంజాయి అక్రమ రవాణా నిల్వ మరియు విక్రయాలను అరికట్టేందుకు కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు అనుమానాస్పదంగా గంజాయి తరలిస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీఐ సూచించారు గంజాయి వినియోగం ఆరోగ్యానికి కుటుంబాలకు సమాజానికి హానికరమని ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రజలు రాత్రివేళ ఇళ్లకు తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు గ్రామాల్లో కొత్త వ్యక్తులు లేదా అనుమానాస్పద వాహనాలు కనిపించినా ఏదైనా అసాధారణ కదలికలను గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రజల భద్రతకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## సాయుధ పోరాట త్యాగాలు చిరస్మరణీయం



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

వీరోచిత తెలంగాణ సాయుధ పోరాట త్యాగాలు చిరస్మరణీయమని, కమ్యూనిస్టుల రక్తతర్పణంతోనే నిజాం నిరంకుశ పాలన అంతమైందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సిపిఐ కొత్తగూడెం పట్టణ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాతకొత్తగూడెం సెంటర్లో సాయుధ పోరాట వారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత ఎర్రజెండాను ఆవిష్కరించి, అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరస్వామి, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, భూక్య శ్రీనివాస్, పట్టణ నాయకులునిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, భవాని, తెల్లాకుల భాస్కర్, మల్లేష్, రవికిరణ్, కాశి, నాగరాజు, సాంబిరెడ్డి, కార్పొరేటర్ నాగలక్ష్మి ృ మంగ, రామలక్ష్మి ృ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

. **కోదాడ: ప్రభాతవార్త సెప్టెంబర్ 13** హాలియా మున్సిపాలిటీలోని వినాయక మండపాల వద్ద నిర్వాహకులు భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ అన్నారు ఆదివారం మున్సిపాలిటీలోని వినాయక మండపాలను సందర్శించి కమిటీ సభ్యులకు జాగ్రత్తలు సూచనలు తెలియజేసినట్టు తెలిపారు వినాయక నవరాత్రుల సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బందికి పోలీస్ శాఖ విద్యుత్ శాఖ అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు

# దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ.

## ఖమ్మం రోటరీ క్లబ్, పువ్వాడ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో

ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 13.

తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు 88 వ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అయితే వినాయక చవితి రాకతో ఈ సారి ఒక రోజు ముందుగానే ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గత 14 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 1,140 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలను అమర్చినట్లు వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమానికి పువ్వాడ ఫౌండేషన్ రూ. 3,52,000 ఆర్థిక సాయాన్ని రోటరీ ట్రస్ట్ ద్వారా అందజేసింది. తన తండ్రి 88 నిండు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మానవతా దృక్పథంతో బాధితులకు చేయూతనందించాలనే ఉద్దేశంతో ఈ నిధులను సమకూర్చినట్లు ఈ రోజు ఒక్క రోజే 88 మందికి కృత్రిమ పాదాలు అందించినట్లు చెప్పారు. గత 30 ఏళ్లుగా ఖమ్మంలోని రోటరీ లింబ్ సెంటర్ ద్వారా వేలాది మందికి సేవలు అందించడం



ఎంతో అభినందనీయమని కొనియాడారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఈ సెంటర్ ఎంతో కృషి చేస్తోందన్నారు. పేదలకు ఉచిత మరియు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే 1996లో ఖిమమతా హాస్పిటల్ఖి (జనతా హాస్పిటల్) ను ప్రారంభించామని, నాటి నుండి నేటి వరకు లక్షలాది మంది పేదలకు ఉచిత వైద్యం అందించామని గుర్తుచేశారు. కమ్యూనిస్టు నాయకుడిగా, ప్రజా పక్షాన నిలబడిన పువ్వాడ నాగేశ్వరరావు తమ కుటుంబానికి ఎంతో స్ఫూర్తి అని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే తమ కుటుంబం విద్యా, వైద్య, సామాజిక రంగాల్లో సేవలందిస్తోందని స్పష్టం చేశారు. దివ్యాంగుల



కదలికలకు, వారి ఆత్మవిశ్వాసానికి తోడ్పడుతున్న రోటరీ క్లబ్ సభ్యులకు, వైద్య బృందానికి మరియు నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం రోటరీ ట్రస్ట్ చైర్మన్ మల్లాది వాసుదేవ్, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ప్రెసిడెంట్ హరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ కాళ్ళ పాపారావు, సెక్రటరీ దొడ్డపనేని సాంబశివరావు, వంగల జగన్నాథం, పసుమర్తి రంగారావు, ఎన్ వి ఎన్ ఎస్ ఎన్ ప్రసాద్, చిటోజు రామకృష్ణ, వల్లభనేని రామారావు నాయకులు శిరిది కృష్ణ, పగడాల నాగరాజు, బత్తుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కరెంట్,సాగునీరు ఇవ్వని చేతకాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం..: మాజీ మంత్రి పువ్వాడ

**రైతులను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి...**

**. 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దే....**

**కేసీఆర్ ఆనాడే చెప్పిండు మోసపడితే గోసపడతారు అని..**

**.. సాగునీరు, ఉచిత విద్యుత్ అందించిన కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష..**

**కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప, చేతల ప్రభుత్వం కాదు..**

రఘునాథపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 13:

మండలం కేంద్రంలోని గణేశ్వరం గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సభలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో రైతులు అల్లాడిపోతున్నారు. పగటిపూట ఉపాధి లేక, రాత్రివేళల్లో కరెంట్ లేక ఒళ్లు, కడుపు మండుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. 3 ఫేస్ విద్యుత్ లేకపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోవడం వంటి పాత కాంగ్రెస్ రోజుల నాటి దుస్థితి మళ్లీ పునరావృతమైంది. కేసీఆర్ హయాంలో రైతులు దర్జాగా పొలాల్లో పనిచేసుకునే వారని, కానీ నేడు యూరియా



బస్తాల కోసం యాప్‌ల పేరుతో రైతులను క్యూ లైన్లలో నిలబెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. ఖిరైతు బంధుఖి సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయం కోసమే వాడుకుంటోందని, పంటల సమయానికి రైతులకు సహాయం అందడం లేదని విమర్శించారు. రూ 2 లక్షల రుణమాఫీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క గ్రామంలోనూ పూర్తిగా అమలు చేయలేకపోయిందని, రఘునాథపాలెం మండలంలో ఏ గ్రామానికైనా వచ్చి బిఆర్ఎస్ సవాలును స్వీకరించాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు ..2,500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు మూడు సంవత్సరాల్లో ..75,000 వరకు బాకీ పడ్డారని లెక్కలతో సహా వివరించారు. కేసీఆర్ ..1,00,116 అందిస్తే, తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క మహిళకూ తులం బంగారం ఇవ్వలేదని



దుయ్యబట్టారు. వృద్ధులకు రూ. 4,000, వికలాంగులకు రూ. 6000 పెంక్షన్ ఇస్తామని చెప్పి మాట తప్పారని, అలాగే ..500 కే గ్యాస్ సిలిండర్ హామీ కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సస్యశ్యామలంగా మారిందని, రైతులకు నిజమైన భరోసా దక్కిందని నాయకులు స్పష్టం చేశారు. రైతాంగం మరియు ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు యాసా రామారావు, ఆర్జెసీ కృష్ణ, గుత్తా రవి, మాధంశెట్టి హరిప్రసాద్, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పిన్ని కోటేశ్వరరావు చెరుకూరి ప్రదీప్, దొంతు సత్యనారాయణ, హనుమంత్ రావు, ఎల్లబాబు, గోవర్ధన్, రవి, వినోద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## వీకే కోల్ మైన్‌ను పరిశీలించిన డైరెక్టర్ పి పీ



రుద్రంపూర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

సింగరేణి డైరెక్టర్ (పి పీ) కె. వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్ (వీకేసీఎం) ను ఆదివారం సందర్శించి గని కార్యకలాపాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గనిలో కొనసాగుతున్న



కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించిన డైరెక్టర్ పి పీ, భద్రతా చర్యలు, సేఫ్టీ ప్రికాషన్స్, బొగ్గు డిస్పాచ్ స్థితి, ఓవర్‌బర్డెన్ రిమూవల్ (ఓబీఆర్) పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గనిలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని



సూచించారు. ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రతా చర్యలు చేపడుతూ, సేఫ్టీ ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్ లక్ష్యాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓబీఆర్ పనితీరును మెరుగుపరచడం ద్వారా భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గని కార్యకలాపాల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి సత్వర పరిష్కారాలు చూపాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు భద్రతకు పెద్దపీట వేయాలని డైరెక్టర్ పి పీ సూచించారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ( పీ పీ)తో పాటు ఏరియా జనరల్ మేనేజర్ వెంకట రమణ, వీకేసీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ జి శంకర్ , ఎస్ఎస్ఓ(సర్వే) వెంకటేశ్వర్లు , మేనేజర్ (ఫారెస్ట్రీ) రమణ రెడ్డి, ఎస్టేట్స్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు: పోలీస్ కమిషనర్..

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, మట్టి గణేష్ విగ్రహాలను వినియోగిద్దాం..పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను జరుపుకుందామన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# వృద్ధురాలికి తప్పిన పెను ప్రమాదంవర్షానికి కూలిన రేకుల ఇల్లు

ఆళ్లపల్లి 13 సెప్టెంబర్ ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మండల పరిధిలోని రామంజిగూడెం గ్రామ పంచాయతీ ఇప్పనపల్లి గ్రామంలో గొగ్గెల నరసమ్మ (65) అనే వృద్ధురాలి రేకుల ఇల్లు శనివారం రాత్రి అకాల వర్షంతో పూర్తిగా నేలమట్టమైన సంఘటన చోటుచేసుకుంది, వర్షం ఎక్కువగా కురుస్తున్న సమయంలో వృద్ధురాలు ఆ రేకుల ఇంట్లోనే ఉండగా రేకుల శబ్దం రావడంతో వెంటనే బయటకు రావడంతో ప్రాణాపాయం నుండి బయటపడిందని, క్షణాల్లోనే రేకుల ఇల్లు కుప్పకూలి రేకుల కింద ఉన్న సామాను మొత్తం ధ్వంసమైందని, గొగ్గెల నరసమ్మకు ఇద్దరు కుమారులు ఉన్నారని ఒకరు పట్టణ ప్రాంతంలో నివసిస్తుండగా మరొకరు అదే గ్రామంలో వేరే చోట నివసిస్తున్నారని ప్రస్తుతం వృద్ధురాలు ఒంటరిగా ఉంటోందని ఇల్లు



కూలిపో వడంతో నిలువ నీడ లేకుండా పోయి కన్నీరు మున్నీ రుగా విలపి స్తోందని, కూలిన ఇల్లును అధికా రులు పరిశీలించి తక్షణమే ఇల్లు మంజూరు చేసి ప్రభు త్వం ఆదుకో వాలని గ్రామస్తులు కోరుతున్నారు

## ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వారోత్సవాలు

**పాల్వంచ, సెప్టెంబర్ 13,(ప్రభాత వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి



ఎస్.కె.సాబీర్ పాషా పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మేయర్ మూడు గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యుడు, కార్పొరేటర్ సాయిబాబా, ఈసం కెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పు శెట్టి రాహుల్ హాజరయ్యారు. అలాగే పాండురంగాపురం ఉమ్మడి గ్రామపం చాయతీ నుంచి సీపీఐ నాయకులు ఇరుకుపాటి సుధాకర్, కొత్తగూడెం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోతు రవినాయక్, గుగులోతు బద్రు, ఇస్లావత్ లాలు, యువ నాయకులు నూనావత్ రాజా హుస్సేన్, శ్యామ్, నరేష్, గోవర్ధన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## మట్టి వినాయకుడే ముద్దు.. పర్యావరణ పరిరక్షణే పెద్ద పూజ

### గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమలు, మొక్కల పంపిణీ

**పాల్వంచ, సెప్టెంబర్ 13,(ప్రభాత వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం భజన మందిరం రోడ్డులో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రీన్ ఎర్త్ సొసైటీ ప్రతినిధి రమేష్ రాథోడ్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "మట్టి విగ్రహాల వైపే అడుగు వేయాలి.. పర్యావరణ అనుకూల ప్రతిమలతోనే వినాయకుడిని పూజించి ప్రకృతిని కాపాడుకుందాం" అని పిలుపునిచ్చారు. సొసైటీ అధ్యక్షుడు బాలినేని సత్యనారాయణ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతగా 2012 నుంచి ప్రతి ఏడాది ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు, మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పాల్వంచ ప్రాంతంలో పరిశ్రమల కాలుష్యం అధికంగా ఉన్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అలాగే వినాయక నిమజ్జనాల సమయంలో నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, అధిక శబ్దంతో కూడిన డీజేలను ఉపయోగించవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ ప్రాంగణంలో కదంబ మొక్కను ప్రకృతి ప్రేమికుడు, వండర్ కిడ్ ఇంగ్లాండ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ విశ్వమిత్ర చౌహాన్, సొసైటీ అధ్యక్షుడు బాలినేని సత్యనారాయణ కలిసి నాటారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ వీరు నాయక్, పసుమర్తి రాము, ఎల్లపల్లి శ్రీనివాస్, అనిల్ ఇస్లావత్, రవి నునావత్, మూడ్ జయరాం, ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్, తేజావత్ వెంకట్, దుర్గాప్రసాద్, పట్టాభి రామారావు, కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి కృ, వీరభద్రం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో కొత్వాల నారాయణ 17వ వర్ధంతి నిర్వహణ"

**పాల్వంచ, సెప్టెంబర్ 13,(ప్రభాత వార్త :**

డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సహకార సంఘం అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు తండ్రి దివంగత కొత్వాల నారాయణ 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం పాత



పాల్వంచలోని వారి స్వగృహంలో కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నారాయణ సేవలను, ఆయన కుటుంబానికి అందించిన విలువలను కుటుంబ సభ్యులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కుమారులు కొత్వాల సత్యనారాయణ (పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్), కొత్వాల నరసింహారావు, కొత్వాల ఉమామహేశ్వరరావు, కోడళ్ళు కొత్వాల సావిత్రి, కృష్ణవేణి, కొత్వాల విమలాదేవి (పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్), నళినీకుమారి, కుమార్తె పరిటాల సీతామహాలక్ష్మి కృ, అల్లుడు పరిటాల విష్ణుమూర్తి, అలాగే మనవళ్లు, మనవరాళ్లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచీలు

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచీ లాంటి వారని, వారి దిశా నిర్దేశంలో విద్యార్థులు తమ ప్రతిభకు పదునుపెట్టి ఉన్నతులుగా ఎదుగుతారని నల్గొండ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.రమాదేవి అన్నారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె.బి. బాలు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి అవార్డులను ప్రదానం చేశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని 24 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు డిప్యూటీ కలెక్టర్ రమాదేవి, భద్రాచలం మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్, టీజీఓ జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య చేతులమీదుగా అవార్డులు అందచేసి సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎం.రమ (పాల్వంచ), బి.బాలాజీ (చుంచుపల్లి), వి.రాజశ్రీనివాసరావు (భద్రాచలం), సోయం కృష్ణ (దుమ్ముగూడెం), ఎన్.శ్రీనివాస్ (పాల్వంచ), టి.వనజ (అశ్వాపురం), షాబీర్‌బాషా (పినపాక), వి.వి. కోటేశ్వరరావు (మణుగూరు), బి.రమేష్ రాథోడ్ (ములకలపల్లి), బి.బాబూరావు (బూర్గం పాడు), ఎం.రూపావినయ్ (వర్ర), టి.శ్రీరాములు (చంద్రుగొండ), జి.మోహ న్‌లాల్ (లక్ష్మి దేవిపల్లి), పి.సుధశ్రీ (పాల్వంచ), ఎం.రాజయ్య (చుంచుపల్లి), వి.దస్రు (ములకలపల్లి), బి.రాము (చుంచుపల్లి), ఆర్.నాగజ్యోతి (జూలూరుపాడు), ఎన్.కిరణ్ కుమార్ (చంద్రుగొండ), బి.సుజాత (సుజాతనగర్), ఎస్.రాజశేఖర్ (పాల్వంచ), ఎస్.కె.నజీయా (చుంచుపల్లి), ఎం.పుష్పలత (ఇల్లందు), నాగమణి (దమ్మపేట) లకు అవార్డులు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవ జిల్లా అధ్యక్షులు బి. వీరు నాయక్, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు సాయి క్రిష్ణ, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, రత్నాకర్, హనుమాన్ జిమ్ కమలాకర్, జుబ్బు, మొక్కల బాలు, రాజేష్, రంగ, సుభాని, జయశ్రీ, వర ప్రసాద్, బాలకృష్ణ ,నాగ కుమార్ పాల్గొన్నారు.






## మట్టి విగ్రహాలతోనే ప్రకృతికి మేలు కాలుష్య రహిత పండుగలు జరుపుకోవాలి

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష్మీ దేవిపల్లి మండలం పరిధిలోని లక్ష్మీ దేవిపల్లి, లోతువాగు గ్రామ పంచాయతీలలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య యువజన,



మహిళా విభాగాల ఆధ్వర్యంలో ఆదివారం మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు తీవ్రంగా కలుషితమై జీవకోటికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వకాలం నుంచి వస్తున్న సంప్రదాయాల ప్రకారం మట్టితో చేసిన విగ్రహాలనే పూజించి నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని సూచించారు. సమాజ శ్రేయస్సును కాంక్షి స్తూ ప్రకృతికి హాని కలగకుండా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన ఆర్యవైశ్య మహాసభ, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రజలంతా కాలుష్య రహిత పండుగలను జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దారా ధీరజ్, ఉప సర్పంచ్ పాషా, ప్రశాంత్ నగర్ వార్డు సభ్యులు బిల్లా, సిపిఐ పార్టీ నాయకులు ఈసం రాములు, సంగం రవీందర్, నితిన్, శ్రీధర్, శ్రీకాంత్, అదర్ల శ్రీకాంత్, బోయిన శివ, బోయిన ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో రేపు ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ...

### కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళీ

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, అందులో భాగంగానే సోమవారం కొత్తగూడెంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళీ తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొత్తగూడెం ముస్లిం మైనారిటీ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషం. ఇది సమాజంలో మత సామరస్యానికి ఒక గొప్ప ప్రతీకగా నిలుస్తుందని ఆళ్ల మురళీ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 7 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్"ప్రకృతి కోసం... భవిష్యత్తు కోసం... మట్టి వినాయకుడు కోసం..." అనే నినాదంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతోంది. మట్టి వినాయకుడిని ఆరాధించడం మన సంస్కృతి మాత్రమే కాదు, మన భవిష్యత్తును కాపాడుకునే మన బాధ్యత కూడా అని నిర్వాహకులు స్పష్టం చేశారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ, మత సామరస్యాన్ని చాటిచెప్పే ఈ ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు మరియు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆళ్ల మురళీ పిలుపునిచ్చారు.

# గణేష్ ఉత్సవాలకు మండపాల ముస్తాబు.

**మండలంలో వినాయక చవితి సందడి.**

**.నేడు కొలువుదీరనున్న గణనాథులు.**

**ఏన్కూరు,సెప్టెంబర్ 13, ప్రభాత వార్త**

:వేద కాలం నుంచి..గణపతిని తొలుత ఆరాధించడం వల్ల మనము తలపెట్టిన పనులు ఎలాంటి ఆటంకాలు లేకుం డా జరగడమే కాక..కార్యములో విజయంతో పాటు గమ్యాన్ని..లక్ష్యాన్ని పొందవచ్చనేది ప్రజల విశ్వాసం.దేవుళ్లలో వినాయకుడికి ప్రత్యేక స్థానం ఉంది.అందుకే వినాయక చవితి పిల్లలకు..పెద్దలకు ఇష్టమైన పండుగ.అందరూ ఎం తో సరదాగా..సందడిగా..వీధి వీధికి విగ్రహాలు పెట్టి పూజలు అందుకొని విఘ్నాలు తొలగించే వినాయకుడి పండుగ అంటే అందరికీ ఆనందం..వినాయక చవితి ఉత్స వాలకు ఏన్కూరు మండలం ముస్తాబవుతోంది.గణేష్ మండపాల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో యువజన సంఘాలు..గణేష్ ఉ త్స వ కమిటీలు పోటా పోటీగా మండపాలను ఏర్పాటు చేస్తున్నాయి.మండపాలను విద్యుత్ అలంకరణలు..ప్రత్యే క డెకరేషన్లు..ఆకర్షణీయమైన అలంకరణలతో నిర్వాహకులు తీర్చిదిద్దుతున్నారు.రంగురంగుల విద్యుత్ దీపాలు వివిధ రకాల అలంకరణ..సామాగ్రితో మండపాలను ప్రత్యేకంగా ముస్తాబు చేస్తున్నారు.(నేడు)గణనాథులను మం డపాల్లో ప్ర తిష్ఠించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.వినాయక విగ్రహాల కొనుగోలు..తరలింపు.. మండపాల అలంకరణ



పనుల్లో కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారు.భక్తులను ఆకట్టుకునేలా మండపాల చుట్టూ రాత్రి వేళల్లో మెరిసిపోయేలా రంగురంగుల ఎల్ఈడి లైట్లు..సీరియల్ బల్బులు..చండీ దీపాలు..మరియు ఆధునిక లైటింగ్ సెట్టింగ్స్ ను యువత..మండపాల నిర్వాహకులు ఎంతో ఆసక్తితో ఏర్పాటు చేస్తున్నారు.జై జై గణేశా అం టూ మండపాలలో గణపతులను నెలకొల్పేందుకు నిర్వాహకులు విగ్రహాలను తరలిస్తున్నారు.గణనాథుడి తొలి పూజకు మండపాలు అందంగా ముస్తాబుతున్నాయి.దీంతో మండలంలోని గ్రామాల్లో ఇప్పటికే గణనాథుడి సందడి నెలకొంది.“గణపయ్య వస్తున్నాడు..పండుగ సందడి తెస్తున్నాడు“అన్నట్లుగా గ్రామాలలో వినాయక చవితి వేడుక ల సందడి ముందుగానే కనిపిస్తుంది.గణనాథుడు రాకకోసం భక్తులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా.మండలం మొ త్తం పండగ శోభను సంతరించుకుంటుంది. సహజ సిద్ధమైన పూల తోరణాలు..పల్లెటూరి వాతావరణానికి తగ్గట్టుగా పచ్చని మామిడి ఆకులు..అరటి ఆకులు..మేలైన బంతిపూలు..చామంతి పూలు దండలతో మండపాల ముఖద్వారాలను పండుగ శోభ ఉట్టిపడేలా అలంకరిస్తున్నారు.భక్తిశ్రద్ధలతో ఉత్స వాలకు సిద్ధం..వినాయక చవితి నుంచి నవరాత్రుల పాటు మండపాల వద్ద ప్రత్యేక పూజలు..భజనలు..సాంస్క ృతిక కార్య క్రమా లు..అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్స వ కమిటీలు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి.సాయంత్రం వే ళల్లో మండపాల వద్ద భక్తుల సందడి నెలకొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు.చిన్నారులు..యువత ఉత్స వాల్లో భాగస్వా ములు కావడానికి ఉత్సా హం చూపుతున్నారు.నిబంధనలు పాటిస్తూ ఉత్స వాలు..గణేష్ ఉత్స వాలను భక్తిశ్రద్ధలతో..ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులు..పోలీసులు నిర్వాహకు లకు సూచిస్తున్నారు.మండపాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు తీసుకోవడంతోపాటు విద్యుత్ భద్రత..శ బ్ద కాలుష్య నియంత్రణ తదితర నిబంధనలను పాటించాలని కోరుతున్నారు.నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఎలాం టి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సహకరించాలని సూచిస్తున్నారు.గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం..వినాయక చవితి నేపథ్యంలో మండలంలోని ప్రధాన కూడళ్లు..వీధులు పండుగ శోభను సంతరించుకుంటున్నాయి. మండపాల వద్ద భక్తి గీతాలు..ప్రత్యేక అలంకరణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది.గణనాథుల ప్రతిష్ఠా పనతో ఉత్స వాలు అధికారికంగా ప్రారంభం కానుండటంతో భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం.. దేశాన్ని రక్షించుకుందాం..



**కొణిజర్ల సెప్టెంబర్ 13 ప్రభాత వార్త:**

ఈనెల 28న ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభ 29 30 తేదీలలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల వాల్పోస్టర్లను ఈరోజు కొణిజర్ల మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది.కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా నాయకులు ఖాసిం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల మూలంగా నేడు దేశంలో రైతాంగం పరిస్థితి తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఎన్నికలకు ముందు 2022 వరకు రైతుల యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేసి రైతును రాజు చేస్తానన్న ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలు తుంగలో తొక్కి వేసినారని కేంద్రం తీసుకువచ్చిన రైతు కార్మిక వ్యతిరేకమూడు నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడులను విద్యుత్ బిల్లునుఎత్తివేయాలని లక్షలాదిమందితో ఢిల్లీ సరిహద్దులలో 750 మంది అమరులైన ఫలితంగా మోడీ ప్రభుత్వం దిగివచ్చి వాటిని రద్దు చేస్తానని రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధర స్వామినాథన్ సిఫారస్ లను కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తానని ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చి వాటిని అమలు చేయకుండా రైతాంగానికి తీవ్ర ద్రోహం చేసినారని వీటన్నిటికీ వ్యతిరేకంగా రైతు కూలీలను ఐక్యం చేసి రైతాంగ పోరాటాలను ముందుకు తీసుకుపోయే విధంగా ఈ మహాసభలలో భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని ముందుకు తీసుకు వెళుతుందని ఈనెల 28 ఖమ్మంలో జరిగే బహిరంగ సభను 29 30 తేదీలలో జరుగు మహాసభలను అన్ని వర్గాల ప్రజలు రైతులు కూలీలు కార్మికులు విద్యార్థి మేధావులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు . అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆంగోత్ భాష ,మండల అధ్యక్షుడు కార్యదర్శులు బంటు లచ్చన్న ,పఠాన్ ఖాసింఖాన్, చల్లా ఉపేందర్, బానోతు రమేష్ ,ఇస్లావత్ కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## జాస్తిపల్లి ముచ్చర్ల రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం తొలగింపు



**కామేపల్లి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

జాస్తిపల్లి బీసీ కాలనీ ముచ్చర్ల మెయిన్ రోడ్డు వరకు రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు,ముళ్లపదలు , చెత్తా చెదారం ను ఆదివారం తొలగించారు. జాస్తిపల్లి సర్పంచ్ ధరావత్ నాగమణి, ఉప సర్పంచ్ దేవేండ్ల శైలజ ల ఆధ్వర్యంలో తొలగించి శుభ్రపరచారు. గ్రామస్తు లు, వాహనదారులు, కా లనీవాసుల సౌకర్యార్థం, వర్షాకాలం దృష్ట్యా వాటిని తొలగించి శుభ్రపరచారు.దీంతో కాలనీ వాసులు, స్థానికులు పడు తున్న ఇబ్బందులు తొలగిపోయాయి.పిచ్చి మొక్కలు, ముళ్లపదలు, చెత్తా, చెదారం తొలగించి రహదారిని శుభ్రపరచి ఇబ్బందులను నివారించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు ి శ్రీనివాసరావు, మేకల అశోక్, దేవేండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ కమిటీని నూతన నియామకాలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ వేముల మల్లేష్ మహారాజ్ ఆధ్వర్యంలో జిల్లాకాంగ్రెస్ ఎస్సీ సెల్ కమిటీకి నూతన నియామకాలు చేపట్టారు.జిల్లా ఎస్సీ సెల్ కమిటీని మరింత బలోపేతం చేయడంతోపాటు పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించేందుకు అదనపు వైస్ చైర్మన్లు, జనరల్ సెక్రటరీలు, అధికార ప్రతినిధి, సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలను నియమించారు. ఈ నియామకాలు 13 సెప్టెంబర్, 2026 నుంచి తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ వేముల మల్లేశ్ మహారాజ్, వైటీడీఏ మెంబర్ డా.లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్‌కు నూతనంగా నియమితులైన నాయకులకు అభినందనలు తెలియచేశారు. పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని, ఎస్సీ వర్గాల అభ్యున్నతికోసం సమిష్టిగా పనిచేయాలని వారు సూచించారు.

**– జిల్లా ఎస్సీ సెల్ నూతన కమిటీ వివరాలు..:**

వైస్‌చైర్మన్‌గా ఉడుగుల ఉషారాణి(మహిళ), బొందుగుల కొమురయ్య, జనరల్ సెక్రటరీలుగా – తాళ్లపల్లి అనిల్‌కుమార్, గొల్లూరి పృథ్వీరాజ్, మోతె జనార్దన్, మాతంగి కొమురయ్య, పులి శోభన్‌బాబు ఎన్నిక కాగా, అధికార ప్రతినిధిగా గొల్లూరి రమేష్, సెక్రటరీలుగా ఎడ్ల సారంగపాణి, రామగల్ల వెంకటేశ్, మారపాక యాదయ్య, గాదెపాక ప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా సాదువ్యాల సాంబరాజు, ములుగూరి వంశీ, కల్లెపు శ్రీకాంత్ నియమితులయ్యారు.

**– మండల, పట్టణ అధ్యక్షుల నియామకం..:**

జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్‌ను క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతోపాటు ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషిచేసేవిధంగా నూతన మండల, పట్టణ స్థాయి నాయకులకు బాధ్యతలు అప్పగించారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ పట్టణ చైర్మన్‌గా ముస్త్యాల చందర్, పట్టణ వైస్‌చైర్మన్‌గా గంగరపు జితేందర్, జనగామ పట్టణ వైస్‌చైర్మన్(మహిళ)గా రామగల్ల నాగరాణి, బచ్చన్నపేట మండల చైర్మన్‌గా – పాకాల చిరంజీవి నియమితులయ్యారు.



## పేద కుటుంబానికి రూ.5లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ

**బచ్చన్నపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన నారం మల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమె వైద్యచికిత్స కోసం రూ.5లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు చేయించేందుకు కాంగ్రెస్ రాష్ట్రనాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ చొరవ చూపారు. ఆసుపత్రికి వెళ్లి మల్లమ్మను పరామర్శించి, బాధిత కుటుంబసభ్యులకు ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నూకల



బాల్‌రెడ్డి, నల్ల మహేందర్, అంకిరెడ్డి శ్రీధర్, చింతపండు రాణి అంజయ్య, మాజీ సర్పంచ్ మల్లయ్య, ఈర్ల శివరాం, కొన్నె మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 26న సిద్ధులగుట్టలో లక్షబిల్వార్చన

**బచ్చన్నపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**

శ్రీ స్వయంభు సిద్దేశ్వరస్వామి దేవస్థానం సిద్దులగుట్టలో ఈనెల 26న లక్షబిల్వార్చన సామూహిక పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించను న్నట్లు ఆలయ ప్రధానపూజారి ఓం నమశివాయ ఆదివారం తెలిపారు. 108 జంటలతో పూజాకార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆశ్వయు జ శుద్ధపౌర్ణమి సందర్భంగా సోమవారం శివుడికి ఎంతో ప్రీతికరమైన రోజున 21పత్రాలతో లక్ష బిల్వార్చన మహోత్స వాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే దంపతులు రూ.1,016 చెల్లించి రశీదు పొందా లని సూచించారు. పూజా హాజరయ్యే దంపతులు ఉదయం 11గంటలకు విధిగా ఆల యానికి చేరుకోవాలన్నారు.

## అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**తిరుమలాయపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 13**

తిరుమలాయపాలెం అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కె ఏం ఎస్ ) ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో సెప్టెంబర్ 28, 29, 30 తారీకులల్లో మూడు రోజులు నిర్వహించనున్న జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, కాకరవాయి , రాజారం గ్రామాల్లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గొర్రెపాటి వీరస్వామి మాట్లాడుతూ దేశంలో రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభల సందర్భంగా మహాసభలకు ముందు రోజు ఖమ్మం పట్టణంలో వేలాది మందితో నిర్వహించనున్న మహాప్రదర్శన జరుగుతుందన్నారు అదేవిదంగా బహిరంగ సభ జరుగుతుందని , బహిరంగ సభను రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రైతు–కూలీల సమస్యలపై జరిగే ఈ జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించి ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు అమ్మోజు బ్రహ్మాచారి గడ్డం శ్రీనివాస్ రెడ్డి కొత్త పెల్లి శ్రీను లింగయ్య నగేష్ శ్రీను భిక్షం తదితరులు పాల్గొన్నారు

## గణేష్ మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**కారేపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

గణేష్ మండపాల వద్ద నిర్వాహక కమిటీ అప్రమత్తంగా ఉండాలని విద్యుత్తు ఇతర విషయాల్లో జాగ్రత్త వహించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారం మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి, సకల శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి దివ్య ఆశీస్సులతో మండలంలోని ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, విషాదాలు చోటుచేసుకోకుండా వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరగాలని కోరుకున్నారు.గణేష్ ఉత్సవ నిర్వాహకులు, భక్తులు గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఉత్సవాలు జరిగే అన్ని రోజుల్లో అప్రమత్తంగా ఉండాలని తిరుమల రావు సూచించారు.గణేష్ మండపాలు, ప్రచార బోర్డులు, అలంకరణ సామగ్రి, ఇతర తాత్కాలిక నిర్మాణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ తీగలు, హైటెన్షన్ లైన్లు, విద్యుత్ స్తంభాలకు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**కామేపల్లి, సెప్టెంబర్ ప్రభాతవార్త:**

ఈనెల 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకెఎంఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కామేపల్లి మండ లం ముచ్చర్ల గ్రామంలో ఆదివారం పోస్టర్లను ఆవి ష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోల అప్పారావు పాల్గొని మాట్లాడారు. అఖిల భారత రైతు కూలీ సంఘం నాలుగోవ జాతీయ మహాసభలు సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 28న వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు.ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజలు, రైతు కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఉన్న రైతాంగ సమస్యలు, వ్యవసాయ రంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం, దేశాన్ని రక్షించుకోవడం తదితర అంశాలను ఈ మహాసభలలో చర్చించుకుని భవిష్యత్తు ప్రణాళికను, కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయక విప్లవమే ప్రధానంగా ఈ మహాసభలలో చర్చలు జరుగుతాయన్నారు. భూమి సమస్య, పట్టాదారు పాసుపుస్తకాల సమస్య, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల సమస్యలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం అఖిలభారత రైతు కూలీ సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు.

# వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వాలి

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త**

మండలం తిప్పారెడ్డిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వ్యవసాయ రంగానికి 24 గంటలు కరెంటు ఇవ్వాలని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతులతో జరిగిన ధర్నాకు సంఘీభావం తెలుపుతూ ధర్నాలో పాల్గొని రైతులను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ రైతులకు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేయాలని గంట గంటకు కోత పెట్టడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వలన వర్షభావ పరిస్థితులు ఏర్పడి పంటలు ఎండిపోతున్నాయని. బావులు.బోర్ల ద్వారా పంటలు పండించడానికి కరెంట్ లేకపోవటం వలన పంటలు ఎండిపోతున్నాయన్నారు. నివాస గృహాలల్లో కరెంటు లేకపోవటం వలన దోమలు కరిసి ప్రజలకు మలేరియా, టైఫాయిడ్ , (ఫైలేరియా) బోదకాలు తదితర వ్యాధులు సోకి అనారోగ్యం తో హాస్పటలల్లో చేరుతున్నారని అన్నారు.



ప్రభుత్వ హాస్పిటలల్లో వైద్య సదుపాయాలు సరిగా లేక వైద్యులు సక్రమంగా విధులకు హాజరుకాక ప్రజలు ఇబ్బందులకు గురవుతూ ప్రైవేట్ హాస్పటలల్లో వైద్యం కోసం కిక్కిరిస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కరెంటు కోతలు లేకుండా రైతాంగానికి గృహ అవసరాలకు కోతలేని విద్యుత్ ఇవ్వాలని తిమ్మిడి హనుమంతరావు అన్నారు. గ్రామాలల్లో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్. ఫాగింగ్ చేయుట , రోడ్లు శుభ్రత చేయాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టాలని తిమ్మిడి హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. అఖిలభారత ఐక్య రైతు సంఘం( ఏఐయుకేఎస్) మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు. పోలే పొంగు ఉప్పలయ్య. గోకనపల్లి వెంకన్న. దొడ్డ వెంకన్న. వార్డ్ మెంబర్ గోకనపల్లి మంగ. తోకల సీతారాములు. పత్తేపురపు దాసు. దొడ్డ రవి. చందావత్ బీమా. భూక్య కళ్యాణ్. బోడ మంజీలాల్. రామ. రంగ. పాల్గొన్నారు.

# పోషణతోనే పసిప్రాయానికి బలం.

### పోషణ పై ఇంటింటా చైతన్యం.
### .పసి బిడ్డల ఆరోగ్యమే లక్ష్యం..
### .సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు

**.ఏన్కూరు,సెప్టెంబర్ 13, ప్రభాత వార్త**

:చిన్నారులు..గర్భిణీలు.. బాలింతల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మండలంలో 9వ పోషణ మాసోత్సవం ఘనంగా ప్రారంభమైంది.సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నెలరోజుల పాటు అంగన్వాడీ కేంద్రాల వేదికగా వివిధ అవగా హన కార్యక్రమాలను నిర్వహించనున్నారు."మన అంగన్వాడీ..మన బాధ్యత"అనే నినాదంతో ప్రజలను భాగస్వా ములను చేస్తూ పోషకాహారం..రక్తహీనత నివారణ..చిన్నారుల సమగ్ర అభివృద్ధి..తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై చైతన్యం కల్పించనున్నారు.పోషణ లోపాన్ని తొలి దశలోనే గుర్తించి..అవసరమైన పోషకాలను అందించడం ద్వా రా..చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయడమే ఈ మాసోత్సవం ప్రధాన ఉద్దేశం..పోషకాహారమే ఆరోగ్యానికి పునాది.చిన్నారుల ఎదుగుదలలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని సిబ్బంది వివరిస్తున్నారు.ఆహారంలో వైవిధ్యం.. స్థానికంగా లభించే పోషక విలువలున్న పదార్థాల వినియోగం..పరిశుభ్రత..బాల్య దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు.పోషకాహార లోపాన్ని తొలి దశలోనే గుర్తించి అవసరమైన పోషకా లను అందించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేలా చర్యలు తీసుకోనున్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే వేడి వంటకాల నాణ్యత..పోషక విలువలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.పిల్లల బరువు..ఎదుగుద లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పోషకాహార లోపం ఉన్న వారిని గుర్తించి అవసరమైన సూచనలు..సహకారం అందించనున్నారు.రక్తహీనతపై ప్రత్యేక దృష్టి..చిన్నారులు..కిశోర బాలికలు..గర్భిణీలు.. బాలింతల్లో రక్తహీనత సమస్యను తగ్గించేందుకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించనున్నారు. రక్తహీనతకు కారణాలు..తీసుకోవాల్సిన ఆహారం.ఐరన్ సమృద్ధిగా ఉండే పదార్థాల వినియోగం..ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై గ్రామస్థాయిలో చైతన్యం



కల్పించనున్నారు.ఏఎన్ఎంలు..అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో ప్రజలకు ఆరోగ్య..పోషకాహార సూచనలు అందించనున్నారు.ఇంటింటికీ పోషణ సందేశం..అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని ప్రతి గ్రామంలో పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు అవసరమైన సూచనలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉంది.పిల్లల ఆరోగ్యం కేవలం అంగన్వాడీ కేంద్రాల బాధ్యత మాత్రమే కాదని..తల్లిదండ్రులు..కుటుంబ సభ్యులు..స్థానిక సమాజం కూడా సమష్టిగా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు.. సిబ్బంది వివరిస్తున్నారు.పిల్లల ఎదుగుదల..ఆహారపు అలవాట్లు..పరిశుభ్రత..ఆరోగ్య పరిస్థితిని తల్లిదండ్రులు నిరంతరం గమనించేలా అవగాహన కల్పించనున్నారు. సమస్యలను ముందుగానే గుర్తిస్తే సకాలంలో తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.గర్భిణీలు..బాలింతలకు అవగాహన.గర్భిణీలు..బాలింతల ఆరోగ్యంపై కూడా పోషణ మాసంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నారు.సమతుల ఆహారం..వ్యక్తిగత పరిశుభ్రత..తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి మాతృ వందనయోజన తదితర పథకాలపై అర్హులకు అవగాహన కల్పించనున్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ప థకాల ప్రయోజనాలు చేరేలా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించనున్నారు.ఉత్సవం కాదు.. చైతన్య ఉద్యమం కావాలి.నెలరోజుల పాటు నిర్వహించే పోషణ మాస కార్యక్రమాలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా కుటుంబా ల ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకొచ్చే చైతన్య ఉద్యమంగా కొనసాగించాల్సిన అవసరం ఉంది.చిన్నారుల పోషణ..ఆరోగ్యం..పరిశుభ్రతపై తల్లిదండ్రుల్లో అవగాహన పెరిగితేనే కార్యక్రమం ఆశించిన ఫలితాలను సాధిస్తుం దని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.పిల్లల ఎదుగుదలను గమనించాలి.మాదినేని సుశీల.అంగన్వాడీ టీచర్..ఏన్కూరు.పిల్లలకు పౌష్టికాహారం అందించడం తల్లిదండ్రులు ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి.అంగన్వాడీ కేంద్రాల్లో అందిం చే ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు పిల్లల ఎదుగుదలను క్రమం తప్పకుండా గమనించాలి.పోషకా హార లోపం కనిపిస్తే వెంటనే సిబ్బందికి తెలియజేస్తే తగిన సూచనలు..సహకారం అందిస్తాం.పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి.




అరుణ.ఏఎన్ఎం..తిమ్మరావుపేట.చిన్నారుల్లో రక్తహీనత..పోషకాహార లోపాన్ని తొలి దశలోనే గుర్తించడం చాలా ముఖ్యం. గర్భిణీలు..బాలింతలు కూడా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.పోషణ మాసం ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు అవసరమైన ఆరోగ్య.. పోషకాహార అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తాం.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే పూజించాలి

**గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షులు యెర్రా కామేష్**



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షులు,న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం లక్ష్మీ దేవిపల్లి లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని యెర్రా కామేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తులందరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించినట్టు అవుతుందని సహజ మట్టితో రూపొందించిన విగ్రహాలను నవరాత్రులలో పూజించి అనంతరం జల వనరులలో నిమజ్జనం చేయడం ద్వారా జల వనరులకు ఎలాంటి ముప్పు వాటిల్లదని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కృత్రిమ రసాయనిక పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలతో జల కాలుష్యం,వాయు కాలుష్యం హాని కలిగిస్తుందని,రసాయన పదార్థాలతో తయారు చేసే విగ్రహాలను పూజించడం ద్వారా ఏర్పడే దుష్ప్రభావాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు పలివేల సాంబశివరావు, పశుమర్తి అనంతం, దారా ధీరజ్, వేముశెట్టి శ్రీనివాస్,

# ప్రేమ, మానవత్వమే ప్రవక్త మహమ్మద్ బోధనల సారాంశం



కొత్తగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

మతాల మధ్య సోదరభావం, సమాజంలో పరస్పర సహకారం, పేదల పట్ల సేవాభావం పెంపొందించడమే ప్రవక్త మహమ్మద్ బోధనల ప్రధాన ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక సభలో పలువురు స్కాలర్లు ప్రవక్త మహమ్మద్ జీవితం, బోధనలను వివరిస్తూ ప్రసంగించారు. సభకు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హిందూ స్కాలర్ లక్ష్మీ శంకరాచార్య మాట్లాడుతూ... ప్రవక్త మహమ్మద్ జీవితం, ఆయన ఆచరించిన విలువలు నేటి సమాజానికి కూడా ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. మానవుల మధ్య ప్రేమ, శాంతి, సోదరభావం పెంపొందించేందుకు ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రవక్త మహమ్మద్ సందేశాన్ని ఒక వర్గానికే పరిమితం చేయకుండా మానవతా దృక్పథంతో చూడాలని సూచించారు. బ్రదర్ సిరాజ్ మాట్లాడుతూ.... ఇస్లాం గురించి సమాజంలో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రేమ, సహనం, దయ, సహాయగుణం, మానవత్వం వంటి విలువలకు ఇస్లాంలో ప్రాధాన్యత ఉందని వివరించారు. వాణిజ్య మార్గాల ద్వారా భారతదేశానికి వచ్చిన ముస్లింలు తమ విశ్వాసాలను ఆచరించేందుకు ప్రార్థనా స్థలాలను ఏర్పాటు చేసుకున్న చారిత్రక ఆధారాలను ప్రస్తావించారు. డాక్టర్ హాఫిజుల్ రహమాన్ మాట్లాడుతూ... సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలు, అనారోగ్యంతో ఉన్నవారు, ఆకలితో ఉన్న పేదలు, చదువుకు దూరమవుతున్న పిల్లలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తోటి వారి కష్టాలను పట్టించుకోకుండా వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితం కావడం సరికాదన్నారు. ముస్లింలు పరస్పరం సహకరించుకోవడంతో పాటు ఇతర మతాల వారితోనూ ప్రేమ, స్నేహభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. సల్మాన్ నక్షబందీ మాట్లాడుతూ... మానవాళికి సన్మార్గాన్ని చూపేందుకు ప్రవక్తలు తమ సందేశాలను అందించారని తెలిపారు. ప్రవక్త మహమ్మద్ చివరి ప్రవక్తగా మానవ జీవన విధానానికి మార్గదర్శకత్వం అందించారని పేర్కొన్నారు. ఆయన జీవితాన్ని, బోధనలను అధ్యయనం చేయడం ద్వారా వ్యక్తిగత జీవితంతో పాటు సమాజంలోనూ మంచి మార్పు తీసుకురావచ్చని అన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, పట్టణ రాజకీయ ప్రముఖులతో పాటు ముస్లిం ఐక్య సంఘం అధ్యక్షుడు మోలానా ముజాహిద్, ఉపాధ్యక్షుడు షైక్ హుస్సేన్, కార్యదర్శి గౌసుద్దీన్, అబిద్ హుస్సేన్, మొహమ్మద్ జియా తదితరులు పాల్గొన్నారు.

# హాజీ రంజాన్ ఖాన్‌కు ఘన సన్మానం...



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

హజ్ యాత్రను విజయవంతంగా ముగించుకొని వచ్చిన ప్రముఖ వ్యాపారకవేత్త హాజీ మహమ్మద్ రంజాన్ ఖాన్ కు కొత్తగూడెం శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో ఘనంగా బాన్సింగ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి పాల్గొని మాట్లాడుతూ... ఇస్లాంలోని ఐదు మూల స్తంభాల్లో హజ్ యాత్ర ఒకటి అని స్తోమత కలిగిన ప్రతి ఒక్క ముస్లిం హజ్ యాత్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హాజీ రంజాన్ ఖాన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్నికులాలు మతాలు వేరైనా మానవజాతి ఒకటేనని చక్కటి కార్యక్రమం నిర్వహించిన బాన్సింగ్ కి, పెద్ద బజారు మార్వాడి సోదరులకు నయీం ఖురేషి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విమల్ సింగ్, కళ్యాణ్ సింగ్, అర్జున్ సింగ్, బలరాంజీ, మద్రాంజీ, బిక్సింగ్, శాంతి లాల్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

**సర్దార్ పటేల్ కృషితోనే నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి**

**విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం లక్ష్మీ దేవిపల్లి మండలంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజాం పాలకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అధిక



పన్నులు వసూలు చేస్తూ ప్రజలను తీవ్రంగా దోపిడీ చేశారని ఆరోపించారు. బ్రిటిష్ పాలకుల అండతో నిజాం పాలన సుదీర్ఘకాలం కొనసాగిందన్నారు. చివరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ విమోచన పోరాటంలో కమ్యూనిస్టులు కూడా కీలకంగా పోరాడారని, అయితే ప్రస్తుతం రాజకీయ ప్రయోజనాల కోసం వివిధ పార్టీలతో పొత్తులు పెట్టుకోవడానికే పరిమితమయ్యారని అన్నారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలు, సాహసాలను ప్రతిబింబించే మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ విమోచన చరిత్ర, అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవ కార్యక్రమాల్లో ప్రజలంతా పాల్గొని తెలంగాణ చరిత్రను స్మరించుకోవాలని దేవకి వాసుదేవరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితిని భక్తితో జరుపుకోవాలి

**ఐక్యత, సుఖసంతోషాలతో పండుగ వేడుకలు జరుపుకుందాం**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో, సుఖసంతోషాల నడుమ కలిసిమెలిసి జరుపుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆదివారం ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలు, బస్తీలు, ప్రధాన కూడళ్లలో పెద్దఎత్తున ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మండపాల పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు నిరంతరం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన విద్యుత్



సరఫరా అందించాలని, రాత్రి వేళల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అలాగే భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేలా అన్ని శాఖల

# హక్కుల సాధన పోరాటాలతోనే సాధ్యం

## ఓర్వలేక ఏఐటీయూసీ పై సోషల్ మీడియాలో విషప్రచారం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**

సింగరేణిలో కార్మికుల హక్కుల రక్షణ, సంస్థ పరిరక్షణ కేవలం పోరాటాల ద్వారానే సాధ్యమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శనివారం రాత్రి మణుగూరు పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)మణుగూరు బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశం వారు పాల్గొని మాట్లాడారు.

ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసుతో రీజనల్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యంతో జరిపిన చర్చలు సఫలమై, 24 ప్రధాన డిమాండ్లపై ఆగస్టు 27న చారిత్రాత్మక ఒప్పందం కుదిరిందని తెలిపారు.

13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పెర్క్స్ పై ఇన్‌కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించేందుకు అంగీకారం కుదిరిందని అన్నారు.

న్యాచురల్ డెత్ సాధించిన కార్మికుని కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారం, ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహణ, సేఫ్టీ మెటీరియల్ సకాలంలో సరఫరా, డిస్మిస్ కార్మికుల సమస్యల పరిష్కారం తో పాటు మెడికల్ అన్‌ఫిట్ అయిన మైనింగ్, టెక్నికల్ సిబ్బందికి సర్ఫేస్‌లో ప్రత్యామ్నాయ ఉద్యోగం వంటి అంశాలపైన కూడ అంగీకారం కుదిరినట్లు వారు తెలిపారు .





202526 ఆర్థిక సంవత్సర లాభాల వాటా దసరా పండుగ లోపే చెల్లింపు, కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సదుపాయం, సమ్మెలో పాల్గొంటే నో వర్క్‌నో వేజెస్ పెనాల్టీ రద్దు, సింగరేణి పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్ అమలు, సొంత ఇంటి పథకం సాధనకు చర్యలు తీసుకుంటామని అన్నారు.13 ఏళ్ల అధికారంలో ఉండి కార్మికులకు ఏమీ చేయని టీబీ జీకేఎస్ నాయకులు, నేడు ఏఐటీయూసీ సాధించిన చారిత్రాత్మక ఒప్పందాన్ని చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒప్పందాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో 6 ఏళ్లకు పైగా గుర్తింపు సంఘంగా కొనసాగిన టీ బీ జీ కేఎస్ నేడు ఏఐటీయూసీ కాలపరిమితిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. 2023 ఎన్నికల నుంచి పారిపోయిన వారే మళ్లీ ఎన్నికలు అనడం హాస్యాస్పదమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 27 వేల కోట్లుగా ఉన్న బకాయిలు నేటి కాంగ్రెస్ పాలనలో రూ. 56 వేల కోట్లకు చేరాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సింగరేణి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. తాడిచర్ల బ్లాక్2, పీకే ఓసీ2 డిప్ సైట్లను ఏఐటీయూసీ పోరాటంతోనేదక్కించుకున్నామని, త్వరలో పూసపల్లి ఓసీపీ ప్రారంభమవుతుందని తెలిపారు. గతంలో ప్రైవేటు పరం చేసిన కోయగూడెం ఓసీ3, సత్తుపల్లి ఓసీ3లను తిరిగి సింగరేణికి దక్కేలా పోరాడతామన్నారు. 12వ వేజ్ బోర్డు సాధనకై కోల్ ఇండియాపై ఒత్తిడి తెచ్చామని, జాతీయ సంఘాల పిలుపు మేరకు కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ అడిషనల్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ మిర్యాల రంగయ్య, బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఎం.వి. రామనసయ్య, అసిస్టెంట్ సెక్రటరీ మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పుల్లారావు, నాయకులు ఆవుల నాగరాజు, సురేందర్, సురేందర్ రావు, రాజశేఖర్, పిట్ సెక్రటరీలు జి. శ్రీనివాసరావు, బి. రవి, వి. సతీష్, ఆందోని రవికుమార్, సాయి ప్రకాష్ చారి, గుండు శరత్ కుమార్, ఎం. పద్మావతి, రత్నం శివకుమార్, వర్క్‌మెన్ ఇన్స పెక్టర్లు, మైన్స్ సేఫ్టీ కమిటీ సభ్యులు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక స్వేచ్ఛ కాదు.. అభివృద్ధికి నిధులివ్వండి!

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**

గ్రామాల అభివృద్ధికి కీలకమైన గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, చెత్త సేకరణ, ఇతర కనీస సౌకర్యాల నిర్వహణకు సరిపడా నిధులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అశ్వాపురం మండలంలోని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు ఆర్థిక స్వేచ్ఛ అంటూ ఇటీవల అసెంబ్లీ లో చెపుతున్నారని, ఆర్థికంగా గ్రామ పంచాయతీ లో నిధులే లేవని, ఇంకా స్వేచ్ఛ ఎక్కడిదని వారు ప్రశ్నించారు. ఆదివారం అశ్వాపురం లోని తెలంగాణా భవన్ లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పంచాయతీలకు ప్రధానంగా వస్తున్న ఇంటి పన్నుల ఆదాయం, గ్రామ నిర్వహణకు ఏమాత్రం సరిపోవడం లేదని, ఆ ఆదాయం మల్టీపర్పస్ వర్కర్ల జీతాలకే పూర్తిగా సరిపోని పరిస్థితి ఉందని, కొత్తగా సిబ్బందిని నియమించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను విస్తరించాలంటే నిధులు అందుబాటులో లేవని వారు వాపోయారు. గ్రామాల్లో ప్రతిరోజూ చెత్త సేకరణ, పారిశుధ్య పనులకు ఉపయోగించే ట్రాక్టర్లకు డీజిల్ ఖర్చులు కూడా పంచాయతీలకు భారంగా మారుతున్నాయని, డీజిల్ కోసం నిధులు లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో ట్రాక్టర్లు సైతం మూలకు చేరుతున్నాయని, ఫలితంగా చెత్త సేకరణ, పారిశుధ్య కార్యక్రమాలు ప్రభావితమవుతున్నాయని, లక్షల రూపాయల ప్రజాధనం వ్యయంతో గ్రామ పంచాయతీ ప్రజల ఆస్తిగా గత ప్రభుత్వంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ షెడ్లు, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠ ధామాల్లో నిధుల లేమితో సంరక్షణ చర్యలు చేపట్టలేక అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి గ్రామ పంచాయతీ లలో దాపురించిందన్నారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కనీస అభివృద్ధి పనులు చేపట్టాల్సి వస్తున్నప్పటికీ పంచాయతీల ఖాతాల్లో నిధులు లేకపోవడంతో అప్పులు చేసి పనులు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చే డిమాండ్లను తీర్చాలా లేక నిధుల కోసం ఎదురుచూడాలా అన్న పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలంటే కేవలం పన్నుల



ఆదాయంపై ఆధారపడే పరిస్థితికి ముగింపు పలకాలని, గ్రామాల జనాభా, విస్తీర్ణం, అవసరాలను పరిగణనలోకి తీసుకుని పంచాయతీలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించాలని, ఆర్థిక స్వేచ్ఛ పేరుతో పంచాయతీలపై బాధ్యతలు పెంచడం కాకుండా ఆ బాధ్యతలను నిర్వర్తించేందుకు అవసరమైన నిధులు కూడా ప్రభుత్వం సమకూర్చాలన్నారు. గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజల కనీస సౌకర్యాలు నిరంతరం కొనసాగాలంటే పంచాయతీలకు స్థిరమైన ఆర్థిక వనరులు కల్పించాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ముంద్రు వెంకట రామకృష్ణ, మద్రి సంధ్య, కోర్సా అలివేలు, ముర్రం సమ్మయ్య, లకావత్ రామారావు, తాటి వెంకటలక్ష్మి కొంద్రు సోమయ్య, కల్లేటి నాగమణి, సున్నం తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాకపోకలను పునరుద్ధరించిన సర్పంచ్.

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**

అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీ పరిధిలో తుఫాన్ ప్రభావంతో శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డుపై భారీ వృక్షం కూలిపోయింది. దీంతో రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో విషయం తెలుసుకున్న మల్లెలమడుగు గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చా నరసింహారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో రహదారికి అడ్డంగా పడిన భారీ చెట్టు కొమ్మలను తొలగించి, వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. తక్షణమేస్పందించి సమస్యను పరిష్కరించి రాకపోకలను పునరుద్ధరించినందుకు సర్పంచ్ మచ్చా నరసింహారావుకు ప్రయాణికులు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి, మానాది వెంకన్న, చెంచల రాము, వార్డు సభ్యులు దండి రాములు, కుమ్మరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**

మణుగూరు పట్టణంలోని స్నేహ గార్డెన్స్‌లో ఆదివారం శ్రీవిద్య - కృష్ణవేణి విద్యా సంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఉన్నతమైన మార్కులు



సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య సంస్థల కరస్పాండెంట్లు బద్దం శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సారంగ పాణి, ప్రిన్సిపాల్ పి. నాగేశ్వరరావు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ లు హర్షం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**

పంచాయతీ రాజ్ చట్టం2018లోని సెక్షన్ 70(3)కు సవరణలు చేస్తూ



అసెంబ్లీలో తీర్మానం ఆమోదించడం పట్ల మణుగూరు మండల సర్పంచ్‌లు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన సర్పంచ్‌ల సమన్వయ సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాల్సిన అవసరం లేకుండా, నేరుగా పంచాయతీ ఖాతాల్లోనే ఉంచుకుని గ్రామాభివృద్ధి అవసరాలకు తీర్మానం ద్వారా ఖర్చు చేసుకునే వెసులుబాటు కల్పించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. పల్లెల అభివృద్ధే ధ్యేయంగా నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సమావేశంలో సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, కూనవరం సర్పంచ్ ఎనిక శ్వేతా, విప్పాలసింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, లంకమల్లారం సర్పంచ్ పూనెం రమేష్, తోగ్గూడెం సర్పంచ్ మడకం రామకృష్ణ, గుట్టమల్లారం సర్పంచ్ కారం పూజిత, బుగ్గ సర్పంచ్ శెట్టిపల్లి మాధవి, కట్టుమల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సింగరేణి ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఉద్యోగులకు పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. జీఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీఎం కృష్ణయ్య మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించాలని కోరారు. మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి





కాలుష్యం తగ్గడంతో పాటు జలచరాలకు హాని కలగకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. ఉద్యోగులు, కార్మిక కుటుంబాల్లో పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను తెప్పించి వివిధ ప్రాంతాల్లో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జాకీర్ హుస్సేన్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఈఅండ్ఎం) లక్ష్మణమూర్తి, డీజీఎం (ఎఫ్అండ్ఏ) నాగలక్ష్మి, ఏరియా సివిల్ అధికారి వినయ్ సాగర్, రామదాస్, రామూర్తి, శివవీర కుమార్, చైతన్య, అశోక్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్ష వినాయక చవితిని భక్తితో జరుపుకుందాం

### కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

మట్టి విగ్రహాలను పూజించడం ద్వారానే పర్యావరణాన్ని కాపాడుకోవడం సాధ్యమవుతుందని, ప్రతిఒక్కరూ బాధ్యతగా మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కొత్తగూడెం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ)తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు తీవ్రంగా కలుషితమై జీవరాశులకు ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతికి ఎటువంటి హాని కలగకుండా సాంప్రదాయబద్ధంగా పండుగలను జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మునిగడప పద్మ, కూరపాటి సుధాకర్, బండి నర్సింహా, బోయిన విజయ్ కుమార్, శాంతిప్రియ, శహారా అహ్మద్, ధనలక్ష్మి, నాగలక్ష్మి, హరిత, దర్గయ్య, హిమశ్రీ, దాసరి శ్రీనివాస్, కళావతి, స్థానికులు సత్యనారాయణాచారి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# మైనార్టీ గురుకుల కళాశాల నిర్వహణపై ఆందోళన

**సారపాక, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల నిర్వహణ, మౌలిక వసతుల పరిస్థితిపై ఎంపీడీవో జమలారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఈవో జి.రవికుమార్‌లతో కలిసి కళాశాలను పరిశీలించిన ఎంపీడీవో తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కళాశాలలో పారిశుద్ధం, మౌలిక వసతుల పరిస్థితి సరిగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని జమలారెడ్డి అన్నారు. దోమలు, ఎలుకల సమస్యతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. మెనూ



ప్రకారం విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలపై ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. త్వరలో జిల్లా కలెక్టర్‌తో కళాశాల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించి విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల అద్దె భవనంలో నడుస్తుందని పూర్తిస్థాయి మౌలిక వసతులు పరిసరాల పరిశుభ్రంగా లేవని గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు.

## వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి .

**హాలియా ప్రభాతవార్త సెప్టెంబర్ 13** హాలియా మున్సిపాలిటీలోని వినాయక మండపాల వద్ద నిర్వాహకులు భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ అన్నారు ఆదివారం మున్సిపాలిటీలోని వినాయక మండపాలను సందర్శించి కమిటీ సభ్యులకు జాగ్రత్తలు సూచనలు తెలియజేసినట్టు తెలిపారు వినాయక నవరాత్రుల సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బందికి పోలీస్ శాఖ విద్యుత్ శాఖ అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు విద్యుత్ వైర్లు మండపాల ఏర్పాటు భద్రత చర్యల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు




## కార్మిక సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో కార్మిక సంఘాల ఎన్నికల రెండేళ్ల కాలపరిమితి పూర్తయినందున వెంటనే ఎన్నికలు నిర్వహించి అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. సీక్రెట్ బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించి సింగరేణిలో ప్రజాస్వామ్య, పారదర్శక, ప్రాతినిధ్య వ్యవస్థను కొనసాగించాలని సంఘం నాయకులు కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే సింగరేణి అధికారులతో పాటు డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి తెలిపారు. 2023 డిసెంబర్ 27న ఎన్నికల ఫలితాలు ప్రకటించినప్పటికీ, గుర్తింపు, ప్రాతినిధ్య హోదా పత్రాలను 2024 సెప్టెంబర్ 9న అందించారని పేర్కొన్నారు. కార్మిక సంఘాలతో చర్చలు జరిపి వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అన్ని డిపార్ట్‌మెంట్ల హెచ్ఓడీలను కలిసి సమాన హోదా కల్పించాలని కోరనున్నట్లు ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, జబ్బార్, శ్రీనివాస్, రామ్ లాల్ పాసి షాకీర్, రాంబాబుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భక్తులకు“ఎకో ఫ్రెండ్లీ“విగ్రహాలను అందజేత

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



వినాయక చతుర్థి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ “ఎకో ఫ్రెండ్లీ“విగ్రహాలను అందజేశారు.ఎంపీ రవిచంద్ర పర్యావరణ పరిరక్షణను ఆకాంక్షి స్తూ గణనాథుని మట్టి విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేయించి పూజకు అవసరమైన వస్తువులతో పాటు ఖమ్మం, కొత్తగూడెంలలో భక్తులకు ఉచితంగా పంచిపెట్టారు. విగ్రహంతో పాటుగా విఘ్నేశ్వరుడిని పూజించే సందర్భంగా అవసరమయ్యే పత్రి, జంధ్యం,వస్త్రం,పసుపు, కుంకుమ, చక్కెర, నెయ్యి,కొబ్బరికుడుక, పోక చెక్కలు, అగ్గి పెట్టె, అగర్ బత్తీలు, హారతి కర్పూరం, కంకణాలు, అక్షి ంతలు తదితర వస్తువులను అట్టపెట్టెలో భద్రపర్చి భక్తులకు అందజేశారు. అట్టపెట్టెలపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,ఎంపీ వద్దిరాజు ఫోటోలను ముద్రించడం జరిగింది. ఈవిధంగా ప్రత్యేకంగా చేయించిన విగ్రహాలను పూజా సామాగ్రితో పాటు ఖమ్మం బురహాన్ పురంలోని ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ పలువురు భక్తులకు అందజేశారు.అలాగే, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, త్రీ టౌన్ సీఐ కరుణాకర్ తదితర పోలీస్ సిబ్బందికి మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ మ్మ, బీఆర్ఎస్ నాయకుడు భీమా శ్రీధర్,గాజుల రాజం బస్తీలో మాజీ కౌన్సిలర్ బండారు రుక్మేందర్,పలుచోట్ల భక్తులకు బీఆర్ఎస్ నాయకులు విగ్రహాలను పంపిణీ చేశారు.

# ఐకమత్యంతోటే జర్నలిస్టు ల సమస్యలు పరిష్కారం..

**. యూనియన్లు, క్లబ్బుల కతీతంగా జేపీసీ సమావేశం...**



. సత్తుపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ఐకమత్యం తోటే దీర్ఘకాలంగాఎదుర్కొంటున్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించుకోవటానికి వీలు పడుతుందని యూనియన్లు, ప్రెస్ క్లబ్బుల అతీతంగా జర్నలిస్టుల నాయకులు పేర్కొన్నారు. సత్తుపల్లి మండలం సదాశివుని పాలెం గ్రామ సమీపంలోని పామాయిల్ తోటలో ఆదివారం యూనియన్లు, ప్రెస్ క్లబ్బుల కతీతంగా జర్నలిస్టు లు అందరూ మమేకమై జేపీసీగా ఏర్పడి ఎంతో కాలంగా నేలకొన్న జర్నలిస్టుల సమస్యలను అందరం ఏకతాటిగా ఉండి పరిష్కరించుకుందామని పలువురు జర్నలిస్టుల నాయకులు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. ప్రధానమైన పత్రికలో పనిచేస్తున్న విలేకరులు తమ యజమాన్యాలపాలసీ విధానాలకు అనుగుణంగా పనిచేస్తూ సమస్యలు వచ్చేటప్పటికి అన్నీ పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులు యూనియన్లు, ప్రెస్క్లబ్బుల కు అతీతంగా ఏకమైపరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ఎంతో కాలం నుండి సత్తుపల్లి మండలంలో యూనియన్లు, ప్రెస్ క్లబ్ లు, ఏర్పాటు చేసుకొని కొనసాగుతూ ఉన్నారు. నేటిసమావేశంలో అన్ని యూనియన్లు, క్లబ్బులు ఒక్కతాటిగా ప్రయాణం చేద్దామని వాగ్దానం చేసుకొని ఇక భవిష్యత్తులో అందరి సమస్య ఒకటేగా నిర్ణయించుకొని ప్రయాణం కొనసాగిద్దామని సత్తుపల్లి జర్నలిస్టులు అంటే యావత్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిసి పేరు తెచ్చుకుందామని ముక్తకంఠంతో జర్నలిస్టులుపిలుపునిచ్చారు. చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో దీర్ఘకాలకంగా ఎదుర్కొంటున్న జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్లస్థలాలకోరికనెరవేర్చుకోవటానికి ఐక్యమత్యంగా ఉండిపరిష్కరించుకుందామని చర్చించుకోవడం జరిగింది. పలువురు విలేకరులు తమ అభిప్రాయాలను ఈ సమావేశంలో వెలుబుచ్చారు. ఈ సమావేశంలో మాదిరాజు సుధాకర్, ఎండి సైబుద్దీన్, బీవీరామారావు, చక్రపు త్రిమూర్తులు, సిహెచ్ బాలకృష్ణ, బొల్లిపోగు సురేష్, నిమ్మగడ్డ శ్రీకాంత్, కందులగురవయ్య, టి అప్పారావు, మున్నేరు, బట్రా శీను ,జీడిమల్ల శీను, యనమల విజయ్, బాలాజీ, ఆనంద్, కొత్త పెల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాల్లో డిజెలు వినియోగిస్తే కఠిన చర్యలు:సిఐ



అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అశ్వారావుపేట పోలీసులు ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా అశ్వారావుపేట మండల పరిధిలోని డీజే యజమానులు, నిర్వాహకులతో పోలీసు అధికారులు ఆదివారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ నాగరాజు రెడ్డి, ఎసఐ యయాతి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా పాటించాల్సిన నిబంధనలను డీజే నిర్వాహకులకు వివరించారు. ముఖ్యంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, పోలీసుల నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేసి నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా కొంతమంది నిర్వాహకులు ఉత్సవాల పేరుతో భారీ శబ్దాలతో డీజేలు ఏర్పాటు చేయడం, రాత్రివేళల్లోనూ శబ్ద కాలుష్యానికి కారణమవడం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. ఇలాంటి చర్యల వల్ల సాధారణ ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు, అనారోగ్యంతో ఉన్న వారికి తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశంఉందన్నారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా ఎవరైనా డీజేలను నిర్వహించినా, పోలీసుల ఆదేశాలను ధిక్కరించినా, ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిఐహెచ్చరించారు.

# తాగునీటి కోసం కంపగూడెం వాసుల పోరు

**ఖాళీ బిందెలతో రాస్తారోకో .. స్పందించిన అధికారులు రెండు గంటల్లోనే నీటి సరఫరా పునరుద్ధరణ**



ములకలపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలం చౌటుగూడెం పంచాయతీ పరిధిలోని కంపగూడెం గ్రామంలో తీవ్ర తాగునీటి కొరత నెలకొంది. కొద్ది రోజులుగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పంచాయతీ సెక్రెటరీ మురళి సర్పంచ్ పద్మ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు రోడ్డెక్కారు.సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం కంపగూడెం క్రాస్ రోడ్ వద్ద ఖాళీ బిందెలతో గ్రామస్తులు గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ నిరసనతో ప్రధాన రహదారిపై రాకపోకలు తీవ్రంగా స్తంభించిపోయాయి.

**అధికారుల నిరక్ష్యంపై తీవ్ర ఆగ్రహం**

ధర్నాను ఉద్దేశించి సీపీఐ నేత నరాటి రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నప్పటికీ, స్థానిక అధికారులు నాసిరకం మోటర్లు, స్టార్టర్లు బిగించి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అధికారుల బాధ్యతారాహిత్యం వల్లే నేడు ప్రజలు నీళ్ల కోసం అల్లాడాల్సి వచ్చిందని మండిపడ్డారు.

**రంగంలోకి ఎస్సై..** తక్షణమే స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్ ధర్నా విషయం తెలుసుకున్న ఎస్సై మధు ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్‌లతో ఫోన్‌లో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు. అధికారులు సాయంత్రం 5 గంటలలోపు నీటి సరఫరా పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నా విరమించారు. హామీ ఇచ్చిన వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్ తక్షణ చర్యలు చేపట్టారు. కేవలం రెండు గంటల వ్యవధిలోనే పంపుల మరమ్మతులు పూర్తి చేసి కంపగూడెం గ్రామానికి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. సమస్య త్వరితగతిన పరిష్కారమవ్వడంతో గ్రామస్తులు ఉపశమనం పొందారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామస్తులు వెల్కమ్ కన్నయ్య, బక్కులు, ఊ కే ఆదిలక్ష్మి ్మ, పూనెం సుజాత, సబిత, రామకృష్ణ, సున్నం ఈశ్వరి, మహేశ్వరి, మమత, సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థుల విద్యా వికాసానికి దాతల సహకారం

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

:శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్య, వివాహ సహాయ ట్రస్టు ద్వారా ఆర్యవైశ్యుల నుండి దరఖాస్తుల కోరుతున్నట్టు శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్య ,వివాహ సహాయ ట్రస్టు అధ్యక్షులు సిహెచ్ దేవి ప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు. పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించడం ట్రస్ట్ ముఖ్య ధ్యేయమని పేద ఆర్యవైశ్యుల విద్య, వివాహ సహాయం అందించే ఉద్దేశంతో 2012లో ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రస్టు ద్వారా ఇప్పటివరకు సుమారు 375 మంది విద్యార్థులకు విద్యకు, 15 మంది మహిళలకు వివాహ సుమారు మొత్తం రూ : 20 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యా, వివాహం సహాయం అందించుటకు పేద ఆర్యవైశ్యుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని తెలిపారు.దమ్మపేట, పాల్వంచ, కొత్తగూడెం, చండ్రుగొండ, ములకలపల్లి, బూర్గంపాహడ్, లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద విద్యార్థులు 2020, 26 సెప్టెంబర్ 15 నుండి 27వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9848183504, 9493122310, 9848071423, 9440991682 సంప్రదించాలని కోరారు.

## మట్టి గణపతుల విగ్రహాల పంపిణీ



దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

:మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ తంబళ్ల రవి వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి గణపతిని పూజించడం వలన పర్యావరణ, పరిరక్షణ హాని జరగకుండా కాపాడుకోవచ్చు అన్నారు.మట్టి విగ్రహాలను నీళ్లలో వదటం ద్వారా సమస్త జీవరాశులకు ప్రాణహాని కలిగే అవకాశం లేదన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాల పంపిణీ చేసిన ఆర్టీసీ డిఎం..



.. సత్తుపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మాధురి మధు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి విగ్రహాలను ఆర్టీసీ డిఎం లక్ష్మీనారాయణ ఆదివారం విగ్రహాలను పంపిణీ చేశారు. డిఎం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా గత తొమ్మిదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని మాధురి మధు తెలిపారు. ఆదివారం సాయంత్రం సత్తుపల్లిలో 2,000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసామని తెలిపారు. మట్టి విగ్రహాల వినియోగం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని, ప్రజలు రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టివిగ్రహాలను ఉపయోగించాలని సూచించారు.గత తొమ్మిదేళ్లుగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మాధురి మధును పలువురు అభినందించారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం



### కార్పొరేట్ సంస్థల ప్రయోజనమే కేంద్ర విధానాలు

కారేపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా నేడు వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని కార్పొరేట్ సంస్థల ప్రయోజనమే కేంద్ర విధానాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సింగరేణి మండలం పేరుపల్లి జమాలపల్లి గ్రామాల్లో ఈ వారం అఖిలభారత సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 28న చలో ఖమ్మం ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని స్థానిక ప్రజలను కోరారు మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం విధానాల మూలంగా దేశంలో ఉన్న వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని విమర్శించారు. ఎన్నికల వాగ్దానాలలో 2022 వరకు రైతాంగం యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచి రైతాంగ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు ఏ ఒక్కటి కూడా పరిష్కరించలేదన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న 2006 అటవీ చట్టం వన్ ఆఫ్ సెవెంటీ పీసా చట్టం 2013 భూ సేకరణ చట్టం ఫిఫ్త్ సిక్స్త్ షెడ్యూల్ లాంటి చట్టాలను 2022 అటవీ హక్కుల చట్టం నియమావళి పేరుతో గతంలో సాధించుకున్న హక్కులన్నింటిని చట్టాలను ఎత్తివేసి దేశంలో ఉన్న భూములన్నిటిని అందులో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అంటగట్ట చూస్తున్నారని ఆరోపించారు . ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడలు విద్యుత్ సంస్కరణ బిల్లును ఎత్తివేస్తానని లిఖితపూర్వకంగా ఇచ్చి దొడ్డిదారున ప్రవేశపెట్టి అమలు చేస్తూ రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా ఈ మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలలో భాగస్వాములయ్యే విధంగా ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళుతుందని ఈ బహిరంగ సభను మహాసభలను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరినారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి అలెం గురవయ్య వెంకన్న చంద్రయ్య బాటయ్య రాంబాబు పెద్ద చంద్రయ్య లక్ష్మక్క జోగమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా ఆనందంగా నిర్వహించాలి

### మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలి: వైరా ఏసీపీ సారంగపాణి

వైరా టౌన్ సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)



గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఆనందంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వైరా ఏసీపీ సాదుల సారంగపాణి సూచించారు. ఈ సందర్భంగా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను ఆదర్శంగా నిర్వహించాలని కోరారు. ఈ నెల 14న గణేష్ చతుర్థి 25న నిమజ్జనం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండపాలు విగ్రహాలు నిర్వాహకులు శోభాయాత్ర మార్గం నిమజ్జన వాహనాల వివరాలను నమోదు చేసి జియోట్యాగింగ్ చేయనున్నట్లు వెల్లడించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు 24 గంటలూ కనీసం ఇద్దరు వ్యక్తులు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్కు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మండపాల వద్ద లక్కీ డ్రాలు, జూదం నిర్వహించరాదని, మద్యం సేవించి ఎవరూ మండపాల వద్దకు రాకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అనుమతితోనే విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవాలని, నాణ్యమైన వైర్లు, విద్యుత్ పరికరాలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, నీటి బకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించరాదని, ఇతర మతాలను కించపరిచేలా ప్రసంగాలు, పాటలు, ప్రచారాలకు దూరంగా ఉండాలని ఏసీపీ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారాన్ని పోలీసుల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలని తెలిపారు. నిమజ్జన శోభాయాత్రను పోలీస్ శాఖ రూపొందించిన రూట్ మ్యాప్ ప్రకారమే నిర్వహించాలని, శాంతి కమిటీలు, ఉత్సవ కమిటీలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని వైరా ఏసీపీ సాదుల సారంగపాణి కోరారు.

# రైతులకు 24 గంటలూ కరెంట్ ఇచ్చి ఆదుకోవాలి..

కొణిజర్ల సెప్టెంబర్ 13 ప్రభాత వార్త:





రైతులందరికీ 24 గంటల కరెంటు అందించి ఆదుకోవాలనే డిమాండ్తో మండల పరిధిలో స్థానిక గుబ్బగుర్తి సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కె లాల్మియా అఖిలభారత ఐక్య రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ సెప్టెంబర్ 13 14 తేదీలలో జిల్లాలో ఉన్న అన్ని కరెంటు సబ్స్టేషన్ల ముందు ధర్నా చేయాలని పిలుపు భాగంగా ఈరోజు గుబ్బగుర్తి కరెంటు సబ్స్టేషన్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. జిల్లాలో విద్యుత్ కోతలను నివారించి ఎలాంటి అంతరాయం లేకుండా పంటచేలకు త్రీఫేస్ కరెంటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని. గృహాలకు కూడా కరెంటు సౌకర్యం యం కటింగ్ లేకుండా ఇవ్వాలని. కానీ కరెంటు సరఫరా గంట గంటకు కోత పెట్టడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్ల ద్వారా పంటలు పండించడానికి కరెంటు లేకపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. కరెంటు లేకపోవటం వలన దోమలు కాటు వేసి ప్రజలకు మలేరియా. టైఫాడ్. సోకి ఆసుపత్రిలో చేరుతున్నారని. గాలి లేక ప్రజలకు శరీరం విపరీతమైన మంటలు వస్తున్నాయని. డి హైడ్రేషన్కు గురి అయ్యి వాంతులు విరోచనాలు అవుతూ హాస్పటల్ వైద్యం కోసం కిక్కిరిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కరెంటు కోతలు లేకుండా ప్రజలకు అందించాలని. పోడు సాగు దారులకు త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలని ప్రధానంగా ఎల్లన నగర్. రామ నర్సయ్య నగర్ గ్రామాలలో త్రీఫేస్ కరెంట్ కోసం డీడీలు కట్టిన వారికి కరెంటు ఇవ్వాలని. కొనిజర్ల మండలంలో నాలుగు సబ్ స్టేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ప్రజా ఉద్యమాలతో సాధిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు గుగులోతు శివ, మేడికొండలరావు, కంకణాల పెద్ద వెంకటి, గోగుల సోములు, గండికోట లక్ష్మణ్, రాపోలు కృష్ణ, గండికోట బాబు, గోగుల వెంకన్న ,పెత్తర రమేష్, రాపూర్ శ్రీను, ఆలకుంట శీను, ధర్మసోత్ రాప్స్ ,వంశీ ,గణేష్ ,ఉపేందర్, సురేష్ శ్రీ రామ్, భూక్య చిన్న ,తదితరులు పాల్గొన్నారు .




## జాస్తిపల్లి లో ఇంటింటా మొక్కలు పంపిణీ

కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో సర్పంచ్ ధరావత్ నాగమణి,ఉప సర్పంచ్ దేవేండ్ల శైలజ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు.గ్రామస్త లకు ఇంటింటా వివిధ రకాల పచ్చని మొక్కలు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత సాధించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని



కోరారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనాన్ని మరింతగా పెంపొందించేందుకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లెంపాటి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు మేకల అశోక్, దేవుండ్ల రామకృష్ణ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, పంచాయతీ సిబ్బంది, మహిళలు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగూడెం ప్రధాన రహదారిలో గుంతల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బారికేడ్లు ఏర్పాటు



కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

ఇల్లందు ఖమ్మం ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామం లోని ఎస్ బి ఐ ఎదురుగా రోడ్డు దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి.ఆ గుంతలు ప్రమాద భరితంగా ఉండటంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, నల్లమోతు సోదరుల సారథ్యంలో సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణకు బారికేడ్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు సంపత్, కిరణ్, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.కాగా ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి ప్రధాన రహదారిపై, ఎస్బిహెచ్ వద్ద ప్రమాదభరితంగా ఉన్న గుంతల వద్ద మరమ్మతులు నిర్వహించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టి నిండు ప్రాణాలను కాపాడా లని మండల వాసులు, స్థానికులు, ప్రయాణికులు, వాహనదారులు, బ్యాంకు ఖాతాదారులు, రైతులు డిమాండ్ చేశారు.

# భక్తితో పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**మట్టి విగ్రహాల వైపు మొగ్గు చూపాలంటున్న గుడ్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట పుల్లయ్య**

కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా ప్రతియేటా వేలాది విగ్రహాలు తయారై పూజలందుకుంటునాయి.కానీ విగ్రహాల తయారీకి వాడే పదార్థాలు,వేసే రంగులు, నిమజ్జనం రోజు నీటిలో కలిసే రసాయనాల వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి సమస్యగా మారుతోందని గుడ్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట పుల్లయ్య అన్నారు. ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలు,కృత్రిమ రంగులు మరింత ప్రమాదకరమన్నారు. విగ్రహాల తయారీకి ఏమి వాడతారు..? గతంలో సంప్రదాయంగా వినాయక విగ్రహాలను సహజ మట్టితో తయారు చేసేవారు.ప్రస్తుతం పెద్ద విగ్రహాలను తక్కువ సమయంలో తక్కువ బరువుతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఫైబర్, సింథటిక్ పదార్థాలను ఉపయోగిస్తున్నారు.విగ్రహాలకు మెరుపు, ఆకర్షణీయమైన రంగులు ఇవ్వడానికి సింథటిక్ పెయింట్లు,వార్నిష్‌లు,గ్లిట్టర్ వంటి పదార్థాలను వాడతారు.రంగుల్లో ఉపయోగించే పదార్థాలపై ఆధారపడి సీసం, క్రోమియం,కాడ్మియం, పాదరసం వంటి భార లోహాలు ఉండే అవకాశం ఉంది. అయితే ప్రతి విగ్రహంలో ఇవన్నీ తప్పనిసరిగా ఉంటాయని కాదు. ఉపయోగించే పెయింట్, తయారీ విధానాన్ని బట్టి రసాయనాల స్వభావం మారుతుంది. నిమజ్జనంతో నీటి కాలుష్యం... విగ్రహాల నిమజ్జనం అనంతరం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పూర్తిగా కరిగిపోదు. పెయింట్లలోని రసాయనాలు మరియు ప్లాస్టిక్ అలంకరణలు నీటిలో మిగిలిపోవడం వల్ల చెరువులు,సరస్సులు, కాలువలు,నదుల్లో కాలుష్యం పెరిగే ప్రమాదం ఉంది. నీటిలో రంగులు, భారలోహాలు చేరితే నీటి నాణ్యత,జలచర జీవులకి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది.నిమజ్జనం తర్వాత మిగిలే పూలు, ప్లాస్టిక్, థర్మాకోల్, ఇతర అలంకరణ వ్యర్థాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. ప్రజల ఆరోగ్యం పైన ప్రభావం.. కొన్ని పెయింట్లలో ఉండే భార లోహాలు అధిక మోతాదులో పర్యావరణంలోకి చేరి మనుషులు, జంతువులు, జలచరాలకు హానికరంగా మారవచ్చు. ముఖ్యంగా కలుషితమైన నీరు తాగడం, ఆ నీటితో పండించిన ఆహారం తీసుకోవడం ద్వారా కాలుష్య పదార్థాలు శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది. అలాగే విగ్రహాల తయారీ సమయంలో దుమ్ము, పెయింట్ ఆవిరులు, రసాయనాలతో ప్రత్యక్షంగా పనిచేసే కార్మికులకు చర్మం, కళ్లకు, శ్వాసకోశానికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. మట్టి విగ్రహాలే పరిష్కారం.. భక్తి శ్రద్ధలతో పూజించడంతో పాటు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. సహజ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు, సహజ రంగులతో అలంకరించిన విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతాం. ప్లాస్టిక్, థర్మాకోల్ అలంకరణలను తగ్గించి, సహజ సిద్ధమైనవి పునర్వినియోగించగల పదార్థాలను ఉపయోగించాలి. వీలైతే కృత్రిమ నిమజ్జన కుంటలను ఏర్పాటు చేసి, నిమజ్జనం అనంతరం వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించే చర్యలు చేపట్టడం వల్ల కొంతవరకు మేలు జరగవచ్చు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడమే నిజమైన బాధ్యత. మట్టి వినాయకుడిని పూజిద్దాం.. స్వచ్ఛమైన నీటిని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును కాపాడుకుందాం.

# ఎంఈఓ పై అనుచిత ప్రవర్తనపై పీఆర్‌టీయూ టీఎస్ ఖండన

**ˇ20 మంది వచ్చి నినాదాలు చేయడం దురదృష్టకరమని ఆవేదన**

**వర్క్ అడ్జస్ట్మెంట్ పై రగిలిన వివాదం**

కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కల్లూరు మండలంలో వర్క్ అడ్జస్ట్‌మెంట్ విషయంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయంలో చోటుచేసుకున్న పరిణామాలపై పీఆర్‌టీయూటీఎస్ కల్లూరు మండల శాఖ తీవ్రంగా స్పందించింది. పాఠశాలల పనివేళల్లో బోధనకు ఆటంకం కలగకుండా కేవలం నలుగురు సంఘ బాధ్యులు మాత్రమే చర్చకు రావాలని ఎంఈఓ సూచించినప్పటికీ, సుమారు 20 మంది వచ్చి పెద్దగా నినాదాలు చేస్తూ వాదనకు దిగడం దురదృష్టకరమని పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పాకాల రమేష్, చాంద్ సాహెబ్ అన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా విద్యాశాఖాధికారి ఈ నెల 8న జారీ చేసిన వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులపై వివరణ కోరేందుకు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ఈ నెల 11న ఎంఈఓ కార్యాలయానికి వెళ్లారు. ఉదయం 10.30 గంటలకు నలుగురు బాధ్యులు మాత్రమే రావాలని ముందుగా సూచించినప్పటికీ సుమారు 11 గంటల సమయంలో దాదాపు 20 మంది ఎంఈఓ పొదిలి పద్మ ఉన్న కార్యాలయానికి చేరుకున్నారని పీఆర్‌టీయూటీఎస్ తెలిపింది. వర్క్ అడ్జస్ట్‌మెంట్ తమకు అనుకూలంగా ఉండేలా చేయాలని గట్టిగా మాట్లాడుతూ వాదనకు దిగారని, నినాదాలు, గట్టిగా అరుపులతో కార్యాలయ వాతావరణం ఉద్రిక్తంగా మారడంతో అక్కడున్న విద్యార్థులు సైతం భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖాధికారితో మాట్లాడి, మూడు రోజుల సెలవుల అనంతరం ఈ నెల 17న పూర్తి వివరాలు తెలియజేస్తానని ఎంఈఓ చెప్పినప్పటికీ పరిస్థితి సద్దుమణగలేదని పిఆర్టియు నాయకులు తెలిపినారు.వాస్తవ పరిస్థితులను నమోదు చేసుకునేందుకు ఎంఈఓ మొబైల్‌లో వాయిస్ రికార్డింగ్ చేస్తుండగా, కొందరు ఆమె అనుమతి లేకుండా ఫోన్ తీసుకుని రికార్డింగ్‌ను తొలగించారని పీఆర్‌టీయూటీఎస్ ఆరోపించింది. అనంతరం నినాదాలు చేస్తూ వెళ్లిపోయారని పేర్కొంది. ఆ తర్వాత ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద టెంట్ ఏర్పాటు చేసి ధర్నా నిర్వహించారని తెలిపింది. మహిళా అధికారిపై అనుచిత ప్రవర్తన సరికాదు... మండల విద్యాశాఖ కార్యాలయ విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించడం, అధికారిక వ్యవహారాల్లో అనవసర ఒత్తిడి తీసుకురావడం సరికాదని పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ పేర్కొంది. తమ సంఘానికి చెందిన సీనియర్ సభ్యురాలైన ఎంఈఓ పట్ల జరిగిన పరిణామాలపై విచారం వ్యక్తం చేస్తూ, సంఘటనను తీవ్రంగా ఖండించింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన సూచనలు ఇవ్వడంతో పాటు బాధ్యులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను పిఆర్టియు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు పాకాల రమేష్, చాంద్ సాహెబ్ కోరారు.

# మట్టి విగ్రహాల పంపిణీ చేసిన కాటేపల్లి

**100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకి చొక్కాల పంపిణీ**

కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను ఆర్యవైశ్య నాయకులు కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఆదివారం వినాయక భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వాడకం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని



అందులో భాగంగా పర్యావరణ కలుస్తాన్ని తగ్గించేందుకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి సహకారంతో 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకి చొక్కాలు పంపిణీ చేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మండల ప్రజలకు ఉప ముఖ్యమంత్రి భట్టి మంత్రి పొంగులేటి, తుమ్మల, ఎంపీ రఘురామిరెడ్డి ,ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఇరిగేషన్ శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు తరపున వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శీలం కోటేశ్వరి, కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు యాస శ్రీకాంత్, వీరస్వామి, పుల్లారావు, ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, వేము దినాకర్, తోట సుబ్బారావు, గిద్దె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## నిశ్చితార్థ వేడుకకు హాజరైన మువ్వా



కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

రిపోర్టర్ షేక్ మున్నాఫ్ కుమార్తె అర్ఫియా ఆసిఫ్ అలీ నిశ్చితార్థ వేడుకలో టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బేతుపల్లి గ్రామ సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ ( అమ్ములు), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు అభినందనలు తెలిపారు.

## సింగరేణి ఉద్యోగులకు మట్టి విగ్రహాలు పంపిణీ....



సత్తుపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేటి నుంచి ప్రారంభమవుతున్న గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని ఉద్యోగులకు సింగరేణి జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి ఆదేశానుసారం ఆదివారం మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఏరియా పరిధిలోని జెవిఆర్ ఓసీ, కిష్టారం ఓసి, జేవిఆర్ సిహెచ్ పి, నందు వినాయక సమితి పండుగ సందర్భంగా సింగరేణి యాజమాన్యం వారు పర్యావరణ కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి ఉద్యోగులకు ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, సిహెచ్ పి ఎస్ సి ,పి సాయినాథ్, లో మట్టి అగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాస్, ఎస్ఓఎం బెజ్జంకి రాజేశ్వరరావు, ఎన్విరాన్మెంట్ ఇన్చార్జి సంతోష్ కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఐటి యుసి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, పిట్ కార్యదర్శి ఉపేంద్ర చారి, ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మురళీకృష్ణ, తదితర అధికారులు ఉద్యోగులు, పాల్గొన్నారు

## వినాయక సమితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు....

సత్తుపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త





వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలందరకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినాయక చవితి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను వినాయకుడు తొలగించాలని ఎమ్మెల్యే దంపతులు మనస్పూర్తిగా కోరుకుంటున్నామని శుభాకాంక్షలు తెలిపారు. పరమ పవిత్రమైన వినాయక చవితి పండగ పర్వదినం సందర్భంగా ఇళ్లలో మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని వారు పేర్కొన్నారు. పండగ పర్వదినాన్నిపురస్కరించుకొని మండలాల్లోని ఏర్పాటు చేసుకున్న అన్ని మండపాలలో మట్టి వినాయకులను పూజించి మనసంస్కృతినిపర్యావరణాన్నిపరిరక్షించుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ పట్టా రాగమయి దయానందు, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు పిలుపునిచ్చారు. గణనాథుని ఆశీస్సులతో నియోజకవర్గ , రాష్ట్ర, ప్రజలు ఆయురారోగ్యాలు తో, సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవించాలని ఎమ్మెల్యే దంపతులు ఆకాంక్షించారు.

# రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని రైతు సంఘం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కే.వీ. రామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు అమరజీవులు సీతారాం ఏచూరి, సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ స భజరిగింది. తొలుత అమర జీవుల చిత్రపటం వద్ద పలువురు సిపిఎం నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గుడవర్తి నాగేశ్వరరావు, కే.వీ.రామిరెడ్డి మాట్లాడుతూ రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని,



ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి పని, రూ.12 వేలు ఆర్థిక సహాయం వెంటనే అందించాలి వారు చెప్పారు. రైతులకు పాసుబుక్ ల ఆధారంగా ఎరువులు మందులు సరఫరా చేయాలని, కూలీలకు ఉపాధి హామీ పని కల్పించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, రైతు ప్రతినిధులు, ప్రజాసంఘాల ప్రతినిధులు దండా సైదారావు, పెదపాక మల్లేశ్వరరావు, సామాల మల్లికార్జునరావు, తిరపమ్మ, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, కొత్త రాణి, బండి పుష్పలత, చెరువు నరసింహారావు, బండారుపల్లి నాగేశ్వరరావు, పూర్ణచంద్రప్రసాద్, జమాల్ పాషా, బొడ్డు బాబు, రహీమ్, రంజిత్ కుమార్, తానీషా తదితరులు పాల్గొన్నారు.

# గణపతి విగ్రహాల పంపిణీ కో చైర్మన్ గా ముస్లిం యువకుడు ఖాసిం

## "15 ఏళ్లగా మట్టి విగ్రహాల పంపిణీ చేస్తున్న సొసైటీ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

భక్తి, సామాజిక బాధ్యత కలిస్తే పర్యావరణానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఈ దృఢ సంకల్పంతో నేలకొండపల్లి కి చెందిన భక్తరామదాసు సర్వీస్ సొసైటీ మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సొసైటీ ఆధ్వర్యంలో గత 15 ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ముందు భక్తులకు ఉచితంగా అందజేస్తున్నారు. ఎప్పటిలాగే ఈ సారి కూడా ఆదివారం నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు దాదాపు 500 మట్టి వినాయక




విగ్రహాలను పంపిణీ చేశారు. అలాగే, ఇటీవల కాలం లో పాఠశాలలు, కాలేజీలలో పర్యావరణం పై అవగాహన సదస్సులు నిర్వహించారు. కాగా, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంకు విగ్రహాల పంపిణీ కమిటి కోచైర్మన్ గా షేక్. ఖాసింసాహెబ్ అనే ముస్లిం యువకుడును నియమించారు. ఇటు పర్యావరణం,అటు మతసామరాస్యంకు ప్రతీకగా షేక్. ఖాసింసాహెబ్ ఆదర్శంగా నిలిచారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఆ సొసైటీ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కమిటి కోచైర్మన్ గా షేక్. ఖాసింసాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీసు సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, ప్రతినిధులు కొత్త రమేష్, కనపర్తి కోటేశ్వరరావు, గెల్లా జగన్ మోహన్ రావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఏటుకూరి వెంకట రామారావు, బండారుపల్లి నాగేశ్వరరావు, కొత్త వేణుబాబు, పొన్నగాని శ్రీనివాసరావు, పాలడుగు పూర్ణచంద్రప్రసాద్, నంచర్ల దేవిప్రసాద్, కోడూరి వెంకటాచారి, ఎలమద్ది లెనిన్, దేవరశెట్టి లక్ష్మణరావు, కొమ్మూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతల పై బచ్చోడులో రైతన్నల ధర్నా

## ధర్నాకు బి ఆర్ ఎస్ , న్యూ డెమోక్రసి నాయకుల మద్దతు

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త**

తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలు రాజారం, బచ్చోడు , జూపెడ బచ్చోడు తండా , పైనంపల్లి హసనాబాద్ , గ్రామాల రైతులు వ్యవసాయానికి త్రీఫేస్ కరెంటు సరిగా ఇవ్వట్లేదని ఆదివారం ఉదయం 11 గంటలకు దమ్మాయిగూడెం టూ సోలిపురం రహదారిపై బైఠాయించి బచ్చోడు సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకి రైతుల పక్షాన మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశానుసారం తిరుమలాయపాలెం మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి ఆధ్వర్యంలో బచ్చోడు సబ్స్టేషన్ వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న రైతన్నలకు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సంఘీభావం తెలుపుతూ రైతన్నలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మీ రవి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతాంగానికి త్రీఫేస్ కరెంటు 24 గంటలు కేసీఆర్ పాలనలో ఇచ్చామని. రైతులను ఎన్నడూ ఇబ్బంది పెట్టలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో మాయ మాటలు చెప్పి ప్రజలను రైతులను మభ్యపెట్టి మోసం చేసి గద్దినెక్కారు ఆ తర్వాత వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేస్ కరెంటు రైతాంగానికి 24 గంటలు కరెంటు ఇస్తామని కేవలం ఏడు గంటలు మాత్రమే త్రీఫేస్



కరెంటు ఇస్తున్నారని అలా వచ్చిన కరెంటు ఏడు గంటలల్లో అనేకసార్లు ట్రిప్ అవుతుందని ట్రిప్ అవ్వటం వలన కరెంటు మోటార్లు కాలిపోయి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని. అందుకే ఈ ధర్నా రైతన్నలు చేపట్టారని అన్నారు ఇదిలాఉండగా అసలే ఎల్ ని నో ప్రభావంతో పంటలు సరిగా వేయక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఆ కాస్త ఉన్నంతలోనే 24 గంటలు కరెంటు ఇస్తే వేసిన కొద్ది పంటలనైనా కాపాడుకుంటారని లేనిచో రైతులు నానా ఇబ్బందులకు గురవుతారని ప్రభుత్వానికి సూచించారు రైతును ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం మునుముందు మన గలుగలేదని గుర్తు చేశారు ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం లో కరెంటు కోతలు అధిక మొత్తంలో ఉన్నాయని అలా కాకుండా రైతాంగానికి త్రీఫేస్ కరెంటు 24 గంటలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో మండల స్థాయిలో నియోజకవర్గస్థాయిలో జిల్లా స్థాయిలో కరెంటు కోతలపై పెద్ద ఎత్తున రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగేంత వరకు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు అతి త్వరలోనే మీ ఫోర్ ట్వంటీ హామీలను అమలు వరిచేలా చూడాలన్నారు లేనిచో ప్రజలే మిమ్ములను వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాజారం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ మాట్లాడుతూ రైతులకు యాపుల ద్వారా పెర్టిలైజర్స్ అండ్ ఫర్టిసైడ్స్ యాపుల ద్వారా కాకుండా నేరుగా అందించే విధానాన్ని తీసుకురావాలన్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పిండి కట్టలు ఎన్ని కావాలన్నా ఇచ్చామని ఎరువుల కొరత లేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు విడిచి లైన్లో పెట్టవలసి వచ్చిందన్నారు. ఇకనైనా ప్రభుత్వ విధానాన్ని మార్చుకొని రైతులకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గొర్రెపాటి రమేష్ , వీరస్వామి , స్టాలిన్ రెడ్డి ఇందుర్తి ఉపేందర్ రెడ్డి, మట్టె ఉపేందర్ జక్కుల యాదగిరి, కొండలు , రాజు, సామ వెంకట్ రెడ్డి , బిక్షమా రెడ్డి సురేందర్ రెడ్డి బసవా రెడ్డి నాగిరెడ్డి ఐలయ్య నాగరాజు రవి తదితరులు పాల్గొని రైతుల పక్షాన ధర్నా నిర్వహించారు




# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

నూతక్కి గంగాధర్ రావు (ఎన్జీఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ భవనం) నందు నిర్వహించిన 45వ నెల నెలా ఉచిత వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో 127 మందికి షుగర్, బిపి పరీక్షలు, మరొక 60 మందికి కంటి వైద్య పరీక్షలు, 22 మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ హస్నాద్ బాబా వైద్య సేవలు అందించారు. అలాగే, శరత్ మాక్సి విజన్ వారు రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ శిభిరంలో గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, షేక్. తనీషా రోగులకు బీపీ చెకప్ పరీక్షలు చేశారు. రోగులకు ప్రభుత్వ వైద్యశాల ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్, వసుంధర ఒకేషనల్ కాలేజీ విద్యార్థులు, వాలంటీర్లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి. రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు పూర్ణచంద్రప్రసాద్, షేక్. జమాల్ పాషా, కొంగర నారాయణరావు, షేక్. రహీం, షేక్. అబ్దుల్లా, పి.మల్లేశ్వరరావు, డి.సైదారావు, ఎం. నరసింహరావు, ఏ.కోదండరామారావు, కొత్త రాణి, కొత్త చంద్రశేఖర్, సామాల మల్లికార్జునరావు, బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటి కృష్ణయ్య స్ఫూర్తితో పోరాడాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవా ర్త**

అమరజీవి కర్నాటి కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపు నిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం నేలకొండపల్లి లోని అమరజీవి కర్నాటి కృష్ణయ్య స్తూపం వ ద్దగల చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ నాడు నైజాం పాలనలో భూస్వాములు, జమిందార్లు, దేశ్‌ముఖ్‌ల పెత్తనం కొనసాగితే నేడు కార్పొరేట్ సంస్థలు భూములు, సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలపై ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. దోపిడీ రూపాలు మారినా దోపిడీ స్వభావం మాత్రం కొనసాగుతోందని ఆయన చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వేలాది మంది రైతులు, కూలీలు, పేదలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వీరోచితంగా పోరాడారని గుర్తుచేశారు. కర్నాటి కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా వ్యతిరేక విధానాల పై ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మోలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, యర్ర బాబు, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్తియ శ్రీనివాసరావు, మండల కౌన్సిల్ సభ్యులు కాశబోయిన అయోధ్య, పాలపాటి అశోక్, బాలిన కృష్ణంరాజు, ఎస్.కె. సలాం పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ జన్మదిన వేడుకలు

### వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్నూరు కాపు ప్రముఖులు, పాత్రికేయులు, అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 13**

:మాజీ తాజా కార్పొరేటర్ రాపర్తి శరత్ జన్మదిన వేడుకలు ఆదివారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం నాయకులు, వార్డు సభ్యులు, పాత్రికేయులు, స్నేహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై భారీ కేక్‌ను కట్ చేసి రాపర్తి శరత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా జీవితంలో రాపర్తి శరత్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



ప్రజలతో సన్నిహితంగా ఉంటూ అందరినీ కలుపుకొని ముందుకు సాగే ఆయనకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. శరత్‌ను అభిమానించే నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, చందు జనార్దన్, శీలంశెట్టి వీరభద్రం, పసుపులేటి దేవేందరరావు, మదూరు



పూర్ణచందర్‌రావు, మెంతుల శ్రీశైలం, బచ్చు మధు, తాళ్లూరి హనుమంతరావు, పసుపులేటి నాసరయ్య, తోట రామారావు, జంగిలి రమణ, రంగా జనార్దన్, ఉండేలా గంగాధర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, పసుమర్తి రామ్మోహన్, ప్రసన్న, గంగిశెట్టి శ్రీనివాస్, బొమ్మిశెట్టి రమేష్, యర్రా అప్పారావు, మాటేటి రవి, సీహెచ్ విప్లవ్‌కుమార్, బైరిశెట్టి శ్రీనివాస్, సూరపనేని బాబురావు, పసుపులేటి నాగరాజు, ఉపేందర్, నాగసాయి శేఖర్, పాల్వంచ రామారావు, తీగల విజయ్, ముత్యం ఉప్పలరావు, పసుపులేటి నాగేశ్వరరావు, హుస్సేన్, యాకూబ్, వెంకట్ నాయుడు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి మాతకు నదీహారతి- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తజనం

**భద్రాచలం కల్చరల్, సెప్టెంబర్ 13(ప్రభాతవార్త):**

భద్రాచలంలోని గోదావరి కరకట్ట వద్ద ఆదివారం భక్తిశ్రద్ధలతో గోదావరి నదీహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాద్రి పురోహితుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాతకు హారతులు సమర్పించి పూజలు నిర్వహించారు. భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ మాట్లాడుతూ.. వినాయక చవితికి ముందు రోజు నిర్వహించిన గోదావరి నదీహారతి అత్యంత పుణ్యప్రదమైనదని అన్నారు. వరసిద్ధి వినాయకుని శుభాశీస్సులతో లోకకల్యాణార్థం గోదావరి మాతకు హారతులు సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు



ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.గత జిల్లా కలెక్టర్ సంకల్పంతో ప్రారంభమైన గోదావరి హారతి కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం కొనసాగిస్తున్నామని రవికుమార్ తెలిపారు. స్థానిక స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, గ్రామపంచాయతీ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ముందుగా గణపతి పూజ నిర్వహించి, శ్రీ సీతారామచంద్రస్వామి వారికి, గోదావరి



మాతకు అష్టోత్తర శతనామార్చనలు చేశారు. అనంతరం స్వామివారికి, గోదావరి మాతకు హారతులు సమర్పించారు. భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భద్రాచలం రెడీమేడ్ బట్టల దుకాణాల సంఘం ఆధ్వర్యంలో పూజా సామగ్రిని సమర్పించారు.కార్యక్రమంలో చంద్రశేఖరశర్మ, రామాచార్యులు, తేజాశర్మ, తిరుపతిరావు, రిషి, సత్యనారాయణరెడ్డి, నరసింహాశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వక్రతుండుని ఆగమనం



**సారపాక, సెప్టెంబర్13 (ప్రభాతవార్త)**

సారపాక గాంధీనగర్ లో కాలువైన శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీ విజయగణపతి (వక్రతుండుని) స్వామి వారి ఏకాదశరాత్రి మహోత్సవములు ఆదివారం అదనపు ఎస్పై ఈ.నాగభిక్షం చేతులు మీదుగా ఘనంగా ప్రారంభించారు. యువత చెడువ్యసనాల బారిన పడకుండా భక్తిభావంతో నడుచుకోవాలని అన్నారు. ముందుగా శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు వెల్ది శివసాయికుమార్ శర్మ మాట్లాడుతూ.. నేటి నుఃడి ఈనెల 26వ తారీకు వరకు ఉత్సవాలు నయనానందకరంగా చేపట్టనున్నట్లు ఈనెల 25న మధ్యహ్నాం 12గంటలకు అన్నప్రసాద వితరణతో పాటు 26శనివారం ఉదయం 9గంటలకు లక్ష్మి గణపతి హోమం, అనంతరం మద్యాహ్నాం 3గంటలకు వక్రతుండుని కలశ ఉద్వాసన, ఊరేగింపు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐటిసి కాంట్రాక్టర్ జలగం చంద్రశేఖర్ వార్డు సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు, ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రేజీ కిడ్స్ విజయోత్సవం



**పాల్వంచ,సెప్టెంబర్ 13,ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టైకా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచిన క్రీడాకారులను అభినందిస్తూ ఖిఖిక్రేజీ కిడ్స్ సక్సెస్ మీట్ఖిఖి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అదనపు కమాండెంట్ పి.కోటేశ్వరరావు హాజరై విజేతలను అభినందించారు.క్రీడాకారులు క్రమశిక్షణ,పట్టుదలతో సాధన కొనసాగిస్తూ రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు మాట్లాడుతూ,టైకా కరాటే టోర్నమెంట్‌లో తమ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పలు పతకాలు సాధించడం గర్వకారణమని అన్నారు.విద్యార్థుల విజయాలకు నిరంతరం అండగా నిలుస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ,ధైర్యం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు.

## హైడ్రా వెబ్‌సైట్ రూపకల్పనలో సారపాక యువతి ప్రతి భ

### కష్టాలను అధిగమించి సాంకేతిక రంగంలో రాణిస్తున్న హర్షితారెడ్డి



**సారపాక, ప్రభాతవార్త:**

చిన్నతనంలోనే తల్లిదండ్రు లను కోల్పోయి నానమ్మ తాతయ్య ల సంరక్షణలో కష్టాలను అధిగమించిన బూర్గంప హాడ్ మండల పరిధిలోని సారపాకకు చెందిన యువతి ఎడమ కంటి హర్షితారెడ్డి సాంకేతిక రంగంలో ప్రతిభ చాటుతోంది. ఎడమ కంటి శ్రీనివాస్‌రెడ్డి-కనకరత్నం దంపతుల కుమార్తె అయిన హర్షితారెడ్డి నాన్నమ్మ సుబ్బాయమ్మ, తాతయ్య పాపిరెడ్డి సంరక్షణలో పెరిగింది. హైదరాబాద్‌లోని విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్స్‌లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) పూర్తి చేసి 2025లో పట్టా పొందింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయంలో డెవలపర్‌గా పనిచేస్తోంది.హరినాథ్‌తో కలిసి హైడ్రా అధికారిక వెబ్‌సైట్ రూపకల్పనలో హర్షితారెడ్డి కీలకంగా వ్యవహరించింది. పౌర సేవలు, అత్యవసర సహాయం, ఫైర్ ఎన్‌ఓసీ, వర్షపాతం, చెరువులు, భూముల వివరాలు, హైడ్రా పరిధి తదితర సమాచారాన్ని ప్రజలకు ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకువచ్చేలా పోర్టల్‌ను రూపొందించారు.వెబ్‌సైట్ ప్రారంభం సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు హర్షితారెడ్డి పోర్టల్ వివరాలను వివరించగా, ఆమె ప్రతిభను కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. సారపాకకు చెందిన యువతి సాంకేతిక రంగంలో రాణిస్తూ హైడ్రా వెబ్‌సైట్ రూపకల్పనలో భాగస్వామ్యం కావడం పట్ల స్థానికులు ఆమెను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణ ఉచిత విగ్రహాల పంపిణీ



**భద్రాచలం కల్చరర్, ప్రభాతవార్త;**

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భక్తులు, పట్టణ ప్రముఖులు, రోటరీ క్లబ్ సభ్యులు హాజరయ్యారు.పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగుల వినియోగాన్ని తగ్గించి సంప్రదాయబద్ధంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమై జలచరాలకు, పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అజీమ్, కొత్త రామకృష్ణతో పాటు రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రకృతికి హాని కలిగించని మట్టి గణపతి విగ్రహాలను ప్రతి ఒక్కరూ వినియోగించాలని కోరారు. భక్తితో పాటు పర్యావరణ బాధ్యతను కూడా పాటించాలని సూచించారు.కార్యక్రమంలో పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొని ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను స్వీకరించారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా రోటరీ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు అభినందించారు.

### వినాయక చవితి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:**పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం ప్రభాతవార్త తో మాట్లాడారు. ఆదిదేవుడైన శ్రీ విఘ్నేశ్వ రుని అనుగ్రహంతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి వెల్లివిరియాలని కోరారు. విఘ్నాలను తొలగించి, విజయాలను అందించే గణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, అందరి జీవితాల్లో శుభాలు నిండాలని ఆయన కోరారు.